ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 264 పేజీలు: 10+4 వెల: 6.50


**భారత్, చైనా సరిహద్దుల్లో పెట్రోలింగ్‌కు ఒప్పందం** 5లో

**23న వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్**

## పోలీసు వ్యవస్థలో

# కొత్త సంస్కరణలు

### వారి సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు

### రాష్ట్రంలో 'జీరో క్రైమ్' ఉండాలి

### రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే కఠిన శిక్షలు : సిఎం చంద్రబాబు



సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 'అమరులు వీరు' చిరుపొత్తాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు తదితరులు

**విజయవాడ,అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రగతికి పోలీసులే కీలకమని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి సంక్షేమాభివృద్ధి కార్యక్రమం అమలులో పోలీసు బాధ్యత మరవలేని దన్నారు. వారి సంక్షేమానికి పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజల ప్రాణాలు,ఆస్తులు కాపాడేం దుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని ప్రశంసిం చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఒక పవిత్రమైన కార్యక్రమం అన్నారు.ప్రజాసేవల కోసం ప్రాణాలు వదిలిన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉండాలని, నేరాలు చేయాలంటే భయపడే విధంగా పోలీసులు ఉండాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఇందిర గాంధీ క్రీడా మైదానంలో అమరవీరులు స్థూపానికి ఆయన నివాళులర్పించారు.పోలీసు ఉద్యోగులు చంద్రబాబు వారి సంప్రదాయక విధానంలో గౌరవ వందనం చేసారు.'అమరులు వారు' పోలీసు వీర జవాన్లపై పోలీసు శాఖ ప్రచురించిన చిరుపొత్తాన్ని సిఎం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఒక పవిత్రమైన కార్యక్రమం అన్నారు. ప్రజా సేవ కోసం ప్రాణాలు వదిలిన పోలీసుల ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన అధికారులు స్ఫూర్తి ఇప్పటికి అందరిలో ఉందన్నారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసుల సేవలు అవసరం అన్నారు.రాత్రి పగలు సనిచేసేది పోలీసులు మాత్రమేనన్నారు. అన్ని శాఖలో కీలకమైంది పోలీసు శాఖ, >>2



కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసి జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

## అమిత్‌షాతో లోకేష్ భేటీ

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు మంజూరు చేయాలని వినతి

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కలిసారు.ఎక్స్ వేదిక చేసిన ట్వీట్‌లో నారా లోకేష్ ఈ విషయాన్ని వివరిస్తూ ఆదివారంరాత్రి అమిత్‌షాను కలిసినట్లు వివరించారు. రాష్ట్రానికి సంబం >>2

### దీపావళి కానుక

## 31 నుంచి 3 ఉచిత

# గ్యాస్ సిలిండర్లు

### సూపర్ సిక్స్ వాగ్దానాలన్నీ అమలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్ వాగ్దానాలన్నింటిని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.అందులో భాగంగానే దీపం పథకం కింద ఈ నెల 31 నుంచి మూడు వంట గ్యాస్ సిలెండర్లును ఇస్తున్నట్లు తెలిపారు.ఇది రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న దీపావళి కానుకని స్పష్టం చేసారు. సచివాలయంలో పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. ఆ శాఖ అధికారులు, చమురు సంస్థలు భారత్ పెట్రోలియం కార్పోరేషన్, ఇండి యన్ ఆయిల్ కార్పోరేషన్,హిందుస్దాన్ సంస్థల ప్రతినిధులతో సిఎం చంద్రబాబు నాయుడు సమీ క్షించారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించడం జరుగుతుం దన్నారు. ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ కలిగి. అర్హతలు ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. ఏడాదికి నాలుగు నెలల వ్యవధి ఒక్కో ఉచిత గ్యాస్ సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు కోసం ఈనెల 24నుండి బుకింగ్ ఏర్పాట్లు చేసామన్నారు. ఈ నెల 31న సిలెండరు ఇస్తామన్నారు. గ్యాస్ సిలెండరు తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీ మొత్తం వేస్తామ న్నారు,ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇబ్బందన్నారు.అయినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత సిలెండరు ఇస్తున్నామన్నారు.

**ఇసుక అక్రమ రవాణా నిరోధించాలి: సిఎం**

రాష్ట్రంలోని ఇసుకను అక్రమంగా పొరుగు రాష్ట్రా లకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఉచితంగా ఇసుకను అందించే అంశంపై సిఎం చంద్రబాబు సోమవారం సమీక్షను నిర్వహించారు.ఉచిత ఇసుక విధానాన్ని పక్కగా అమలు చేయాలన్నారు. ఇసుక లభ్యతను పెంచేందుకు సీనరేజీని రద్దు చేసినట్లు >>2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

## వైసీపీ పాపాలే శాపాలు!

### గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంవల్లే పరిస్థితి క్షీణించింది: డి.సిఎం పవన్

**విజయనగరం, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్ళల్లో వైసీపీ చేసిన పాపాల వల్లనే విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా ప్రబలడానికి కారణమని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. గ్రామాల్లో రక్షిత మంచినీరు, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఆయనన్నారు. సోమవారం ఆయన జిల్లా పర్యటనకు వచ్చారు. విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా గుర్ల గ్రామానికి వెళ్లిన ఆయన అక్కడి డయేరియా బాధితులను పరామర్శించారు. తర్వాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గుర్ల డయేరియా పరిస్థితులపై జిల్లా అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లా డుతూ గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం గ్రామాలకు ఏమీ చెయ్యలేదని విమర్శించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు, రక్షిత మంచినీటి సరఫరాకి కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని,కనీసం నీటి శుద్ధి ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వ సమయమంతా ఐదేళ్లలో వైసీపీ చేసిన తప్పులు సరిదిద్దు కునేందుకే సరిపోతోందన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేయడంతో పాటు బహిరంగ మల విసర్జన కూడా రోగాలకు కారణమవుతోందని, రాష్ట్రవ్యాప్తంగా దీన్ని నియంత్రించాల్సి ఉందని ఆయనన్నారు. స్వచ్ఛ భారత్ సంకల్పాన్ని నెరవేర్చాలన్నదే కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలో జల్ జీవన్ మిషన్ కింద ఇటీవలే సుమారు ఆరు వందల కోట్ల రూపాయలను విడుదల చేశామని ఆయన చెప్పారు. గుర్లలో నెలకొన్న పరిస్థితులే రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కూడా ఉన్నాయని చెబుతూ ఇలాంటి వాటిని నియంత్రించేందుకు బాధ్యత తీసుకుంటూ అంతే బాధ్యతగా పనులుకూడా చేస్తామని పవన్ స్పష్టం చేశారు. గుర్ల పరిస్థి తుల్లో సీనియర్ ఐఎఎస్ అధికారి విజయానంద్ క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారని, అనంతరం బాధితులకు పరిహారం ఇచ్చేవిషయంపై సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని తెలి పారు. అయితే, ప్రస్తుతానికి తన వ్యక్తిగతసహాయంగా ఒక్కో బాధిత కుటుంబా నికి లక్ష చొప్పున పది కుటుంబాలకు పది లక్షలు ఇస్తున్నానని ఆయన ప్రకటించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ళ లలిత కుమారి, పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

**డయేరియా రోగులను పరామర్శించిన డి.సిఎం పవన్** 2లో



### పోలీసుల అదుపులో

## మాజీ మంత్రి కుమారుడు

### వలంటీర్ హత్య కేసు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అయినవిల్లి మండలం వాలంటీర్ దళిత యువకుడు జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసులో ప్రధాన నిందితుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్‌ను పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. గత రాత్రి తమిళనాడు మధురైలో ఉన్న శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు అనంతరం అక్కడ న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. తదుపరి ట్రాన్సిస్ట్ వారెంట్ ద్వారా పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కొత్తపేట డిఎస్పి ముందు హాజరు పరచి పోలీసులు ముద్దాయిని విచారణ చేస్తున్నారు.

ఇప్పటికే ఈ వాలంటీర్ హత్య కేసులో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు పినిపే శ్రీకాంత్ అనుచరుడిగాఉన్నవడ్డీ ధర్మేష్‌ను అరెస్టు చేసి 14న రిమాండ్‌కు తరలిం >>2



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

### ఐదుగురు మావోయిస్టులు మృతి

**చర్ల ప్రభాతవార్త:** మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సరిహద్దు ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని నారాయణ పూర్‌జిల్లా కోపర్షిబ్రమాగఢ్ అటవి ప్రాంతంలో బద్రతా బలగాలకు మావోయిస్టులకీ భీకర ఎదురుకాల్పులు జరిగాయి. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పెద్దఎత్తున సమావేశం అయ్యా రన్న ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఐదురుగు మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు మావోయిస్టుల సామాగ్రి లభ్యమైంది. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీఎన్నికలకు విఘాతం కల్పిం చేందుకు ఈ సమావేశం అయినట్లు మహారాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించినట్లు తెలి సింది. గడ్చిరోలి అడిషనల్ సూపర్‌డెంట్ ఆఫ్ పోలీస్ యతీష్ దేశ్‌ముఖ్ అడిషనల్ సూపరిం డెంట్ పోలీస్(అడ్మినిస్ట్రేషన్) ఎం.రమేష్ నేతృ త్వంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురు కాల్పుల్లో సి-60 పాత్ ఫైండర్ సిఆర్‌పిఎఫ్ బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

## సాగునీటి ప్రాజెక్టులలకు

# ప్రాధాన్యత నివ్వాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఎ గఫూర్

### అనంత కలెక్టరేట్ ఎదుట ధర్నా



సోమవారం ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నేత మాజీ ఎమ్మెల్యే గఫూర్

**అనంతపురం, అక్టోబరు 21 ప్రభాతవార్త బ్యూరో:** వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించానలి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని జిల్లా క లెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముందు సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన ధర్నాలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ పాల్గొని ప్రసంగించారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట నిర్వహణ అధ్వానంగా మారిందని విమర్శించారు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను దశాబ్దకాలమైన పూర్తి చేయకుండా ఈ పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అదే విధంగా హంద్రీనీవా వెడల్పు చేస్తామని హామీని విస్మరించారని దుయ్యబట్టారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కేటాయించకపోవడంతో రాబోయే రోజుల్లో సాగునీటి లభ్యత మరింత తగ్గిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూటమిగానూ ఉన్నాయి. కాబట్టి రాయలసీమ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు రూ.10వేల కోట్లు అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక మంత్రిగానూ ఉన్నారని గుర్తు చేశారు. ఆయన చొరవ చూపి అనంతపురం జిల్లా సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం బాషా ధర్నాకు మద్దతు తెలిపారు. >>2

### భర్తను హత్య చేసిన

## భార్యకు జీవిత ఖైదు 2లో

### డ్రోన్ కార్పొరేషన్‌తో

## క్వాలిటీ కౌన్సిల్ ఒప్పందం

### నేటి నుండి విజయవాడలో డ్రోన్ సమ్మిట్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రోన్ కాన్ఫరెన్స్‌లో రెండు ఒప్పందాలపై సంత కాలు చేసినట్లు ఎపి డ్రోన్ కార్పోరేషన్ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు.డ్రోన్ కార్పోరేషన్ అధికారులతో కలిసి రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.క్వాలిటీ రౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం జరుగుతుందని, డ్రోన్ కార్పోరేషన్ ఆఫ్ ఎపి కూడా సర్టిఫైడ్ ఏజెన్సీగా నిలుస్తుందని తెలిపారు. డ్రోన్ కార్పోరేషన్ ద్వారా పైల్ శిక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. తిరుపతి ఐఐటితో నాలెడ్జ్ పార్టనర్ షిప్ ఎంవోయూ కుదుర్చుకుంటామన్నారు. ఎంవోయూ కోసం చాలా కంపెనీల నుంచి దరఖాస్తులు వస్తు న్నాయి. వాటిని అధ్యయనం చేసి ఓ విధానం ప్రకారం ఎంవోయూ చేస్తామన్నారు.డ్రోన్ ఎకొ సిస్టమ్ కోసం స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్ విడుదల చేస్తామన్నారు.దానిని డ్రోన్ కాన్ఫరెన్స్‌కు వచ్చే వారికి అవకాశం అందజేస్తామన్నారు. సలహాలు స్వీకరించి నెల వ్యవధిలో డ్రోన్ పాలసీ తీసుకొస్తామన్నారు.

ఈ నెల 22.23 తేదిలో విజయవాడలో నిర్వహించే డ్రోన్ సమ్మిట్ దేశంలోనే అతి పెద్దదన్నారు.డ్రోన్ సమ్మిట్ మంగళవారం ఉదయం మంగళగిరి సి కన్వెన్షన్‌లో జరుగుతుందన్నారు సాయంత్రం 6.30గంటల నుంచి .రాత్రి 8.30 గంటల వరకు డ్రోన్ ప్రదర్శన జరుగుతుం దన్నారు. ఇందుకోసం విజయవాడ పున్నమి ఘాట్ వద్దకు 5.500ల డ్రోన్లుతో షో నిర్వహిసా మన్నారు.వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌ఛుక్

**నిరవధిక న్యూఢిల్లీ,అక్టోబరు 21:** పర్యావరణ వేత్త, లడక్ సీనియర్ నాయకుడు సోనమ్ వాంగ్‌చుక్ ఆయన అనుచరులు నిరాహార దీక్ష విరించారు. లడక్‌కు రాష్ట్రహోదా,రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్లపై కేంద్ర ఎహోంమంత్రిత్వశాఖ అధికారులు ఆయన్ను కలిసి తమ ప్రతిపాదనలుఉంచారు. అనంతరం ఆయ నకు నిమ్మరసం అందచేసి దీక్షను ఉపసంహరింప చేసారు. డిసెంబరు3న లేహ్ ఎపెక్స్ బాడీ కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు కేంద్రహోంశాఖ అంగీకరించింది. కేంద్ర హోంశాఖ అధికారులు, లడక్ జాయింట్ సెక్రటరీలువచ్చి డిసెంబరు3న చర్చలకు సంబంధిం చిన లేఖఅందచేసారని, ఇప్పటివరకూ నిలిచిపో యిన చర్చలు డిసెంబరు 3న కొనసాగుతా యని, మాప్రధాన డిమాండ్ నెరవేరిందని, ఇరువర్గాల నుంచి నిజాయతీగా సానుకూలంగా చర్చలుజరుగు తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తో లేహ్ ఎపెక్స్ బాడీ కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ నేతృత్వంలో గతనెల 1న లేహ్‌నుంచి సోనమ్ వాంగ్‌చుక్ పాదయాత్రచేపట్టారు.



సోమవారం ఆసుపత్రిలో డయేరియా రోగులను పరామర్శిస్తున్న డి.సిఎం పవన్

# డయేరియా రోగులను పరామర్శించిన డి.సిఎం పవన్

**గుర్ల (విజయనగరం జిల్లా) అక్టోబరు 21 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోమవారం సమీక్షించారు. పవన్ కల్యాణ్ ముందుగా చంపావతి నదిలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని సందర్శించి అక్కడ అధికారులతో సమీక్షించారు. అనంతరం గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా రోగులను పరామర్శించి వారితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం గుర్ల గ్రామానికి వెళ్లి రచ్చబండ వద్ద డయేరియా బాధిత కుటుంబాల వారితో మాట్లాడారు. డయేరియా ప్రబలడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్య లోపం వల్ల ఈ వ్యాధి సోకినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి రక్షిత మంచినీటి పథకం ఒక్కటే ఉన్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అలాగే అధికారులు డయేరియాతో ఒకరే మృతి చెందారని తప్పుడు లెక్కలు చెబుతున్నారని, పది మంది డయేరియాతో మృతి చెందారని పవన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆ యా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా పవన్ కళ్యాణ్ పర్యటనలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు చేదు అనుభవం ఎదురైంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు మంత్రి శ్రీనివాస్ ప్రోటోకాల్‌ను సీరియస్‌గా తీసుకోకపోవడంతో మంత్రి కొండపల్లితో పాటు సీనియర్ నాయకులు వెనుకబడిపోయారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఒక్కసారిగా పవన్ అభిమానులుగుంపులుగా చేరినప్పుటికీ పోలీసులు వారిని నియంత్రించలేకపోయారు. ఈ గందరగోళంలో మంత్రి మంత్రి కొండపల్లి చిక్కుకుపోయారు. ఈ సంఘటన జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌కూడా డిప్యూటీ సిఎం పవన్ పర్యటనలోపాల్గొన్నారు.

# ఎయిర్‌ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు

## సిక్కువేర్పాటువాదనేత గురుపత్వంత్‌సింగ్ పన్ను విడియో

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో గడచిన కొన్ని రోజులుగా విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం అందోళన కలిగిస్తోంది. ఈక్రమంలోనే ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను ఎయిర్ ఇండియాకు హెచ్చరికలుచేసారు. నవంబరు ఒకటినుంచి 19 తేదీలమధ్యలో ఎయిర్ ఇండియా విమానాల్లోప్రయాణించవద్దని ఆతడు హెచ్చరించారు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లరు జరిగి 40 ఏళ్లు కావసునతన్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడిజరిగే అవకాశం ఉందని పన్ను చెప్పాడు. అందులో ఆయా తేదీల్లో ఆసంస్థ విమానాల్లోప్రయాణించవద్దని ఒక విడియో సందేశం విడుదలచేసాడు. కాగా పన్నూ ఇలాంటి హెచ్చరికలు చేయడం ఇదేమీ తొలిసారికాదు. గత నవంబరులోనూ ఇలాంటి విడియో విడుదలచేసాడు.

# కొత్త సంస్కరణలు

>> 24గంటలు పనిచేసే పోలీసు డిపార్ట్మెంట్ మాత్రమేనన్నారు. ఏపిలో జీరో క్రైమ్ ఉండాలన్నారు. రాష్ట్రంలో నేరాలు చేయాలంటే భయపడే విధంగా వ్యవహరించాలన్నారు.శాంతి భద్రతలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చామన్నారు.పోలీసు సంక్షేమం కోసం ప్రతి ఏడాది నిధులు ఇస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థను ఆధునీకరణ కోసం కేంద్ర ముందుకు వస్తోందన్నారు. పోలీసులపై పెట్టుబడి అంటే అది రాష్ట్ర అభివృద్ధికి పెట్టినట్లు అవుతుందన్నారు. నేరస్తులు లేటెస్ట్ టెక్నాలజీ వాడుతున్నప్పుడు పోలీసులు పాతతరం పద్ధతుల్లో ఉంటే పోరాటం చేయడం కష్టమన్నారు. విశాఖ పట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసామన్నారు.ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం కక్షసాధింపు,రాజకీయ వేధింపుల కోసం పోలీసులను వాడారు.ఐపిఎస్ వ్యవస్థను కూడా ఇందు కోసం వాడారు.పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. మాజీ సిఎం జగన్ రక్షణ కోసం రూ.12కోట్లతో కంచె ఏర్పాటు చేసుకుని, ఫింగర్ ప్రింట్ కోసం రూ.10కోట్లు ఇవ్వలేదు, సర్వే రాళ్లపై బొమ్మల కోసం రూ.కోట్లాది రూపాయలు తగలేసిన మాజీ సిఎం జగన్ సీసీ కెమెరాల కోసం రూ.700కోట్లు మంజూరు చేయలేదన్నారు. రూ.500కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి పోలీసులకు సరెండర్ లీవ్ ఇవ్వలేదు. పోలీసు వ్యవస్థపై ఈ ప్రభుత్వం దృష్టి పెడుతుందన్నారు. ఆధునిక పరికరాలు తెప్పిస్తున్నాం,నేరాల తీరు మారుతోంది. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఉమ్మడి ఏపిలో పోలీసులు ప్రజల ప్రాణాలు,ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్పూర్తిగా అభినందిస్తున్నన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణిచివేసాం.ఫ్యాక్షనిజం, రౌడీల ఆటకట్టించాం. శాంతి భద్రతలకువిఘాతం కలిగిస్తే రాజీ పడేది లేదని పునరుద్ఘాటించారు.పోలీసుల సంక్షేమం తమ ప్రభుత్వ బాధ్యత అన్నారు.పటిష్ఠ యంత్రాంగాగా తయారు చేయడం మా కర్తవ్యం అన్నారు. రాష్ట్ర విభజన తరువాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించామన్నారు. ఏపి పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకు వెళ్తామన్నారు. 2016-2019 మధ్య రూ.600కోట్లు ఖర్చు చేసామన్నారు. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు ఖర్చు పెట్టామన్నారు. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర హోంమంత్రి అనిత వంగలపూడి, డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాధాన్యత నివ్వాలి

>> అనంతరం ఆయన మాట్లాడుతూ.. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ 14 ఏళ్ల అయినా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రతి ఎకరానికి సాగునీటిని అందిస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ.. 2008లో చేపట్టిన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ ఇప్పటికీ పూర్తవలేదని తెలిపారు. నిధులు కేటాయించక పోవడంతో పనులు ఎక్కడివక్కడ ఆగిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. సాగునీటికై పోరాటం ఇంతటితో ఆగదని చెప్పారు. ప్రభుత్వంలో చలనం తీసుకొచ్చే వరకు సాగుతుందని చెప్పారు. ధర్నా అనంతరం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలకు సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రెండులక్షల మంది రైతులతో సంతకాలు సేకరించి బడ్జెట్ సమయానికి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఇప్పటికైనా అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి నాయకులు సాగునీటికి నిధుల కేటాయింపులపై స్పందించాలని డిమాండ్ చేశారు. సాగునీటి వసతి లేకపోవడం, గిట్టుబాటు ధరల్లేక జిల్లాలో వ్యవసాయ మరింత సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వచ్చే బడ్జెట్‌లో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు ఆధునీకరణ, హంద్రీనీవా వెడల్పునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య, ఒ.నల్లప్ప, సావిత్రి, నాగేంద్రకుమార్, బి.శ్రీనివాసులు, నగర కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్వి.నాయుడు,జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, నాగమణి, రామాంజినేయులు, వెంకటనారాయణ, రంగారెడ్డి, నిర్మల, జగన్, అచ్చుత్, భాస్కర్ మండల కార్యదర్శులు కుళ్లాయప్ప, సూరి, చెన్నారెడ్డి, మల్లేష్, కృష్ణ నారాయణ, వెంకటేష్, పోతులయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో ఎన్‌డిటివి వరల్డ్ సమ్మిట్-2024లో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఉచిత గ్యాస్ సిలిండర్లు

>> వివరించారు. చెన్నయ్, హైదరాబాద్, బెంగళూరు మార్గాల్లో తరలింపు అధికంగా జరుగుతోందని నివేదికలు ఉన్నాయన్నారు. ఆయా మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చంద్రబాబు స్పష్టం చేసారు. ఉచిత ఇసుక విధానం నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై సామాన్యులు కూడా ఫిర్యాదు చేసేలా సరికొత్త వ్యవసను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలించేందుకు అనుమతినిచ్చామన్నారు. ఇసుకను తీసుకుని వెళ్లేవారు గ్రామ,వార్డు సచివాలయాల్లో నమోదు చేయించాలన్నారు. రీచ్‌లలో తవ్వకాలు, లోడింగ్ ప్రైవేటుకు అప్పగించే విషయంపై పారదర్శకత ఉండాలన్నారు. ఇసుకను ఉచితంగా ఇచ్చే దశలో అక్రమాలకు తావు లేకుండా స్పందించాలన్నారు.మరో పర్యాయం నేను స్పష్టం చేస్తున్నా,ఇసుక అక్రమ రవాణా విషయంలో రాజకీయ నాయకుల జోక్యంపై తీవ్రంగా స్పందించాలన్నారు. ఏ స్థాయి ప్రజా ప్రతిధులైన మొహమాటం లేకుండా కఠిన చర్యలుండాలన్నారు.

# అమిత్‌షాతో లోకేష్ భేటీ

>> ధించిన వివిధ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణ పనులు,నిధులు కేటాయింపుకు సహకరించాలని అమిత్‌షాను కోరినట్లు లోకేష్ తెలిపారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి వీలైనంత ఎక్కువ సాయం అందించి సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో ఇటీవల పరిస్థితులను అమిత్‌షాకు వివరించామన్నారు. ఎపిని బలమైన ఆర్థిక శక్తిగా నిలిపేందుకు అమిత్‌షా సుముఖంగా ఉన్నారన్నారు. ఆయనకు ధన్యవాదాలు తెలిపామన్నారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రభవిష్యత్తుఉజ్వలంగా ఉంటుందన్నారు.

# కుమారుడు

>> చారు. ఈ కేసులో మరికొంతమందిని అరెస్ట్ చేసేందుకు పోలీస్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. మొత్తం మీద వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసులో కీలక నిందితుడిగా ఉన్న పినిపే శ్రీకాంత్ పథకం ప్రకారమే హత్య చేసినట్లు తేటతెల్లమైంది. ఈ కేసులో ధర్మేష్ ఇచ్చిన సమాచారంతో వాలంటీర్ దుర్గా ప్రసాద్ హత్యోదంతంకు తెరపడింది.

# ఎపి హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు

**విజయవాడ,అక్టోబరు 21.ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టులో చలన చిత్రనటుడు అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేసారు. ఎన్నికల సమయంలో నంద్యాలలో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని కోరారు. సెక్షన్ 144 పోలీస్ యాక్ట్ 30 అమలుల్లో ఉండగా అనుమతి లేకుండా జన సమీకరణ చేసట్టారంటూ అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేసారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది.

## వారం - వర్జ్యం

తేది : 22-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా. 1.29
ఆరుద్ర తె. 5.38
వర్జ్యం : మ. 2.10-3.45
దు.ఉ. 8.30-9.17,(2) రా. 10.30-11.17
శుభసమయం: ఉ. 7.30-8.20, సా. 5.00-5.30
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన మనస్పర్థలు పరిష్కరించుకొంటారు. పెట్టుబడులలో స్వల్పలాభాలు పొందుతారు.

**వృషభం :** ఆర్థిక వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. ఇంటా బయటా చికాకులు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాహ యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కన్య :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. పెట్టుబడులకు తగిన సమయం.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

**వృశ్చికం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** మిత్రుల సాయంతో ముందుకు సాగుతారు. కాంట్రాక్టులు పొందుతారు. వృత్తి,వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు చాకచక్యంగా పరిష్కరించుకొంటారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**మీనం :** ఉద్యోగులకు విధి నిర్వహణలో ఎదురైన చికాకులు తొలగించుకొంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 250292
2nd Prize Rs.7000/- 01442
3rd Prize Rs.3500/-
13531 13793 22822 40827 48101
49618 53881 64071 66218 96773
4th Prize Rs.200/-
2230 2324 4264 4424 5054
6076 6822 8183 8493 9118
5th Prize Rs.100/-
0145 1037 2296 4061 4066
5175 6106 9119 9174 9505
6th Prize Rs.50/-
0070 1672 3494 5287 6572 8671
0126 1757 3514 5300 6633 8677
0152 2049 3623 5360 6701 8768
0269 2055 3692 5506 6778 8814
0276 2305 3718 5543 7054 8867
0407 2319 3783 5574 7079 9190
1122 2330 3786 5771 7141 9278
1187 2413 3795 5772 7364 9465
1217 2449 3894 5779 7371 9643
1281 2527 3960 5857 7416 9707
1355 2618 3987 5864 7475 9718
1405 2676 4097 5890 7861 9771
1431 2805 4343 6304 7986 9821
1470 2939 4529 6432 7997 9898
1489 3360 4533 6441 8126 9977
1567 3396 4961 6463 8146
1568 3476 5222 6557 8150

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 613507
2nd Prize Rs.7000/- 63077
3rd Prize Rs.3500/-
05802 10127 14715 16030 24590
25789 25870 55456 59856 65732
4th Prize Rs.200/-
0051 0638 0986 2879 3767
4365 4693 6987 8445 8494
5th Prize Rs.100/-
1019 2214 2518 4089 4649
5686 6705 8327 9152 9253
6th Prize Rs.50/-
0026 1104 3144 4991 6960 8935
0186 1120 3184 5063 6966 9032
0215 1235 3355 5213 7061 9180
0442 1386 3454 5266 7137 9192
0501 1420 3471 5446 7442 9245
0542 1427 3550 5492 7809 9248
0641 1527 3563 5513 7867 9475
0716 1576 3637 5543 7898 9482
0763 1753 3915 5584 8006 9553
0766 1849 4387 5745 8052 9615
0777 1897 4560 5866 8075 9677
0800 1906 4579 5997 8143 9774
0877 1948 4618 6199 8189 9805
0959 2029 4705 6569 8344 9809
0988 2366 4816 6605 8438 9872
0993 2562 4940 6723 8485
1074 2782 4957 6841 8807

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 501606
2nd Prize Rs.7000/- 63413
3rd Prize Rs.3500/-
03560 15131 17625 23197 28712
33895 46889 52058 62962 81744
4th Prize Rs.200/-
0814 1580 2763 2932 3513
4441 6546 8308 8529 9033
5th Prize Rs.100/-
1000 1283 2773 4390 4805
6208 6356 6713 7970 8041
6th Prize Rs.50/-
0016 1889 3723 5259 6363 8259
0234 1945 3746 5275 6366 8328
0301 1981 3886 5277 6539 8446
0628 2028 3950 5353 6644 8543
0640 2257 4107 5423 6762 8608
0686 2417 4187 5624 7027 8649
0728 2579 4303 5633 7286 8694
0766 2786 4469 5743 7642 9131
0799 2907 4478 5775 7666 9154
0867 2963 4487 5878 7715 9190
1017 3260 4518 5957 7736 9206
1019 3314 4759 6007 7745 9318
1042 3357 4762 6009 7850 9539
1142 3448 5065 6106 7987 9722
1218 3467 5112 6178 8134 9756
1374 3524 5165 6179 8171
1746 3647 5179 6351 8185

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 997796
2nd Prize Rs.7000/- 03596
3rd Prize Rs.3500/-
01063 20093 32297 35892 36726
61042 70069 84617 90105 91642
4th Prize Rs.200/-
1807 2762 3255 3272 3875
3954 4324 9687 9861 9940
5th Prize Rs.100/-
0979 2281 3561 3771 3816
3845 4126 5781 5888 9094
6th Prize Rs.50/-
0054 1289 3517 5503 6876 8475
0185 1339 3813 5615 6954 8480
0208 1512 3826 5619 7127 8535
0296 1584 4009 5789 7279 8557
0337 1724 4073 5867 7633 8737
0356 1749 4186 5889 7644 8794
0399 2384 4273 5927 7788 8858
0404 2616 4470 5939 7876 8891
0408 2619 4476 6003 8055 8930
0580 2689 4917 6086 8094 8941
0605 2941 4979 6393 8102 9096
0681 2977 4993 6437 8171 9459
0772 3106 5174 6461 8182 9669
0986 3196 5197 6586 8216 9730
1000 3258 5318 6684 8237 9762
1116 3454 5337 6690 8368
1124 3515 5348 6853 8379

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 737473
2nd Prize Rs.7000/- 93500
3rd Prize Rs.3500/-
06665 10461 11346 35633 43557
45124 57255 76775 79735 95016
4th Prize Rs.200/-
1283 2422 3417 4991 5967
6806 7051 7643 7690 8570
5th Prize Rs.100/-
0492 1960 3192 6466 7043
7531 8045 8314 8928 9410
6th Prize Rs.50/-
0002 1159 3528 5057 7508 8837
0030 1191 3601 5226 7579 9150
0088 1388 3662 5230 7628 9453
0151 1408 3944 5298 7755 9500
0236 1490 3945 5410 7809 9523
0351 1841 3994 5417 7830 9587
0353 1845 4022 5641 7881 9602
0373 1852 4056 5881 8008 9664
0621 1963 4257 6037 8009 9678
0703 2123 4260 6215 8041 9694
0709 2337 4276 6402 8043 9695
0734 2437 4411 6711 8077 9841
0803 2488 4478 6885 8089 9876
0864 2766 4559 6895 8189 9879
0923 2893 4562 6912 8302 9895
0963 3406 4568 7145 8560
1066 3455 5021 7350 8756

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 845608
2nd Prize Rs.7000/- 23137
3rd Prize Rs.3500/-
01971 07522 13963 17596 39330
42342 52256 69213 70252 70894
4th Prize Rs.200/-
0697 1094 1116 2852 3915
5206 5376 7239 8826 9821
5th Prize Rs.100/-
0471 0502 2589 3517 4297
5560 5664 7371 7728 9838
6th Prize Rs.50/-
0076 2107 4001 6148 7516 9030
0130 2264 4044 6162 7528 9117
0154 2286 4126 6581 7543 9206
0191 2338 4214 6588 7549 9356
0234 2527 4401 6608 7630 9420
0245 2744 4431 6705 7986 9467
0269 2916 4753 6731 8137 9518
0565 3167 5078 6967 8287 9675
0724 3321 5088 7031 8340 9692
0785 3379 5230 7083 8347 9796
0918 3496 5289 7142 8364 9807
1091 3536 5729 7291 8656 9834
1473 3597 5757 7336 8708 9835
1662 3611 5779 7364 8776 9890
1737 3628 5875 7367 8815 9965
1869 3891 6037 7427 8819
1889 3933 6066 7513 8965

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 254929
2nd Prize Rs.7000/- 65949
3rd Prize Rs.3500/-
19230 23382 40783 43493 61844
67335 67565 75102 77941 78381
4th Prize Rs.200/-
0914 3782 4237 5947 6166
7252 7987 8017 9284 9917
5th Prize Rs.100/-
0030 0415 0738 0850 3074
3519 4125 5424 6071 8925
6th Prize Rs.50/-
0133 1423 3151 4948 6520 8545
0211 1494 3162 5294 6562 8646
0259 1533 3266 5321 6586 8736
0402 1632 3276 5428 6628 8810
0486 1662 3297 5468 7016 9062
0498 1686 3361 5481 7362 9084
0598 1739 3700 5521 7441 9489
0625 1934 3738 5740 7473 9495
0767 1969 3882 5807 7629 9554
0880 2027 3909 6004 7685 9640
1024 2080 3925 6011 7703 9827
1073 2211 3938 6059 7911 9848
1190 2327 3993 6093 7972 9899
1228 2465 4428 6180 8161 9906
1249 2708 4521 6316 8202 9996
1352 2795 4606 6325 8239
1419 3015 4826 6496 8470

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 572322
2nd Prize Rs.7000/- 30421
3rd Prize Rs.3500/-
25399 29189 35914 42143 44524
48747 59942 61229 88295 94808
4th Prize Rs.200/-
1062 1741 2331 2610 3167
5774 6946 7183 7281 7457
5th Prize Rs.100/-
2997 3343 3369 3452 3538
4814 5177 5357 8904 9805
6th Prize Rs.50/-
0071 2276 4582 6202 7753 8377
0291 2388 4636 6294 7791 8383
0470 2648 4777 6382 7815 8426
0666 2816 4824 6719 7833 8677
0670 2869 4878 6857 7870 8845
0723 2900 4916 6863 7889 8919
0965 2907 4961 6908 7898 8960
1095 3229 5031 6963 7986 9087
1129 3628 5317 7037 8012 9289
1212 3638 5385 7176 8142 9429
1276 3854 5403 7184 8182 9626
1302 4051 5528 7341 8244 9741
1558 4105 5709 7433 8266 9819
1572 4157 5928 7434 8268 9887
1652 4234 5965 7538 8291 9904
1691 4274 5989 7549 8301
1700 4352 6008 7622 8366

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 226850
2nd Prize Rs.7000/- 09640
3rd Prize Rs.3500/-
00892 05226 06215 44539 61490
76390 79761 82719 91041 96739
4th Prize Rs.200/-
1493 2251 2904 3075 3797
4602 5051 7474 7853 8104
5th Prize Rs.100/-
2938 3293 3387 3541 7071
7801 7908 8397 9222 9576
6th Prize Rs.50/-
0090 2639 4067 5584 6867 8927
0720 2703 4196 5650 6939 8964
0777 2748 4309 5830 7265 9101
0952 2790 4323 5852 7322 9180
0977 2852 4437 5944 7473 9271
1060 3165 4501 6013 7521 9286
1492 3469 4604 6143 7575 9552
1640 3493 4623 6170 7802 9555
1658 3569 4721 6180 7844 9556
1660 3669 4727 6230 7971 9604
1700 3684 4759 6305 8035 9648
1876 3734 4883 6370 8151 9714
1907 3754 4897 6393 8221 9805
1916 3781 5010 6472 8436 9824
2200 3787 5135 6524 8457 9952
2248 3949 5193 6568 8607
2453 3964 5430 6708 8610

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 246949
2nd Prize Rs.7000/- 42559
3rd Prize Rs.3500/-
03956 12711 14167 27585 29932
35950 68107 77644 79769 97934
4th Prize Rs.200/-
0357 0408 1834 1917 3750
4369 5206 5676 6034 8671
5th Prize Rs.100/-
1322 2249 3079 3083 3570
4326 4564 5515 6110 8866
6th Prize Rs.50/-
0050 1800 3249 5381 6812 8145
0130 1809 3372 5529 6935 8208
0156 1810 3739 5540 7128 8371
0254 1870 3957 5541 7227 8416
0298 1882 4143 5859 7272 8500
0332 1893 4147 5875 7282 8669
0448 2033 4177 5904 7283 8768
0472 2036 4227 6000 7350 8921
0582 2184 4241 6005 7443 9168
0621 2449 4330 6022 7641 9213
0820 2501 4374 6088 7689 9218
1074 2516 4483 6114 7719 9555
1081 2520 4519 6225 7867 9717
1177 2794 4629 6269 7995 9735
1341 2799 4650 6379 8001 9962
1426 2851 4817 6652 8056
1569 3099 5164 6707 8095

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 971271
2nd Prize Rs.7000/- 82864
3rd Prize Rs.3500/-
14495 25727 36291 47378 47561
58287 69318 71805 82292 93391
4th Prize Rs.200/-
1212 3457 3515 3521 3545
5366 6160 8379 9823 9862
5th Prize Rs.100/-
1390 3441 4456 5838 7439
7635 7913 8556 8718 9837
6th Prize Rs.50/-
0086 1386 2949 4630 6346 8568
0136 1607 2972 4650 6460 8580
0290 1704 2982 4748 6917 8764
0448 1751 2996 4990 7143 8787
0712 1864 3110 5058 7159 8998
0754 1867 3286 5137 7216 9052
0761 1868 3355 5217 7404 9060
0831 1869 3475 5359 7418 9084
0849 1899 3498 5610 7527 9344
0851 1955 3590 5742 7633 9403
0857 1971 3668 5777 7668 9501
0921 2036 3684 5837 7669 9744
0939 2079 4086 5890 7734 9828
0945 2431 4105 5907 7809 9924
1049 2659 4451 5984 7821 9930
1167 2786 4591 6065 8399
1351 2832 4614 6275 8400

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 513959
2nd Prize Rs.7000/- 92897
3rd Prize Rs.3500/-
13504 24727 35268 35705 46508
57610 68386 79151 81375 92382
4th Prize Rs.200/-
2142 2703 3024 3186 3255
3282 4402 8127 9505 9534
5th Prize Rs.100/-
0228 0568 0668 2543 3432
5449 6119 7171 7303 8192
6th Prize Rs.50/-
0014 2188 3782 5459 7137 8612
0109 2267 3902 5482 7225 8613
0156 2318 4001 5630 7310 9084
0314 2416 4125 5748 7421 9176
0337 2420 4296 5807 7452 9194
0650 2787 4352 5860 7591 9364
0710 2796 4490 5875 7780 9514
1056 3104 4522 5939 7885 9567
1266 3239 4530 5953 7901 9602
1269 3267 4731 5996 7905 9696
1386 3294 4837 6226 7963 9727
1603 3358 4870 6282 8157 9800
1624 3483 4900 6365 8343 9841
1683 3574 4929 6446 8418 9874
1711 3595 5161 6574 8462 9964
1935 3699 5162 6610 8496
2057 3765 5237 6797 8572


# భర్తను హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు

**చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అక్రమ సంబంధం వద్దని చెప్పిన భర్తపై కిరోసిన్ పోసి నిప్పు అంటించి కిరాతకంగా హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు విధిస్తూ ఎనిమిదవ అడిషనల్ జిల్లా జడ్జి సుంకర శ్రీదేవి తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి పూర్వపరాలిలా వున్నాయి. పాలసముద్రం మండలం తిరుమలరాజపురంకు చెందిన గోవిందమ్మ, మునివేలులు భార్యభర్తలు. వీరికి తిరుమలరాజపురం జడ్పీ ఉన్నట పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కుమారుడు నందకుమార్ వున్నాడు. గణేష్ తల్లి మల్లిక 12 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన గోవిందమ్మతో మునివేలుకు వివాహం జరిపించింది. వీరు గ్రామానికి వెలుపల పంట పొలాల వద్ద వుండే పెంకుటిల్లులో నివాసం వుండేవారు. పెళ్ళైనప్పటి నుండి మునివేలు భార్య గోవిందమ్మ ఇంటి, పొలం పనులు చేసేది కాదు. ఎద్దైనా అడిగితే భర్త మునివేలుతో గొడవ పడి పుట్టింటికి వెళ్ళిపోయి పది, పదిహేను రోజులు తిరిగి వచ్చేది కాదు. ఈ క్రమంలో గోవిందమ్మ గ్రామంలో, చుట్టుప్రక్కల గ్రామాల్లో పలువురితో అక్రమ సంబంధం పెట్టుకున్నది. ఇది తెలిసి భర్త మునివేలు పలుమార్లు మందలించినప్పటికీ ఆమె తన పద్ధతిని మార్చుకోకుండా మునివేలు మద్యంకు బానిస అయి తరచు భార్యను పద్ధతి మార్చుకోమని చెప్పేవాడు. తాను ఇలాగే వుంటానని ఎదో ఒకరోజు నిన్న చంపేస్తానని భార్య గోవిందమ్మ భర్త మునివేలును హెచ్చరించేది. ఈ క్రమంలో మునివేలుకు కొంత అప్పులు వుండటంతో తన ఆస్తిలో కొంత భాగం అమ్మడానికి బేరాలు ప్రారంభించాడు. భార్య గోవిందమ్మ ఆస్తి మొత్తంను తమ కుమారుడు నందకుమార్‌పై రాసివేయాలని తరచు గొడవ పడేది. ఆస్తి కుమారుడు నందకుమార్‌పై రాయడానికి భర్త నిరాకరించడంతో కుమారుడు నందకుమార్‌ను తీసుకుని గోవిందమ్మ పుట్టింటికి వెళ్ళింది. మునివేలు తల్లి మల్లిక తన కుమార్తెకు ఆపరేషన్ కావడంతో ఆమె ఇంటికి వెళ్ళింది. ఇంట్లో మునివేలు ఒక్కడే వుండటంతో 2017 అక్టోబర్ 17వ తేదీ మునివేలు తన సోదరికి ఫోన్ చేసి ఇంటికి తన భార్య గోవిందమ్మ ఒక్కటే వచ్చిం దని, ఇంట్లో ఎదో పని చేసి వెళ్ళిపోయిందని చెప్పాడు. అలాగే 2017 అక్టోబర్ 24వ తేదీ సైతం మునివేలు తల్లికి ఫోన్ చేసి తన భార్య గోవిందమ్మ రోజు ఎదో ఒక సమయంలో వచ్చి వెళ్తున్నదని ఈ రోజు సైతం ఇంటి వద్దే వుందని చెప్పాడు. మునివేలుకు తల్లి జాగ్రత్తలు చెప్పి పడుకోమని చెప్పింది. అదే రోజురాత్రి 2 గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన మురుగేష్‌రెడ్డి అలియాస్ కన్నన్ అనే వ్యక్తి మునివేలు చెల్లులు మునీశ్వరీకి ఫోన్ చేసి గోవిందప్ప భర్త మునివేలుపై కిరోసిన్ పోసి నిప్పు అంటించిందని అతనిని చికిత్స నిమిత్తం తమిళనాడు షోలింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం అరుక్కంబాడిలోని వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని సమాచారం అందించాడు. ఈ మేరకు మునివేలు తల్లి మల్లిక వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చూడగా మునివేలు శరీరం మొత్తం కాలిపోయి చికిత్స పొందుతున్నాడు. తల్లి మల్లిక ఇంట్లో ఏం జరిగిందని కుమారుడు మునివేలును అడుగగా తన భార్య గోవిందమ్మ 2017 అక్టోబర్ 24వ తేదీ వాళ్ళ అమ్మ ఇంటి నుండి ఇంటికి వచ్చి ఇంటి పనులు చేసుకుంటూ అన్నం వండి తనకు పెట్టిందని, అన్నం తిన్న తరువాత తనకు మత్తుగా వుండటంతో తనను ఎకైనా చేయడానికి అన్నంలో మత్తు మందు ఎమైనా పెట్టావా! అని ప్రశ్నించి గొడవ పడి మంచంపై పడుకోవడం జరిగిందని, రాత్రి 11.30 గంటలకు ఎదో శబ్ధం రావడంతో లేచి చూడగా తన భార్య గోవిందమ్మ ఇంట్లో వున్న కిరోసిన్‌ను ఇంటిచుట్టూ కట్టివుండిన చీర, తార్పాల్‌లపై కిరోసిన్ చల్లుతూ కన్పించింది. చివరిగా మిగిలిన కిరోసిన్‌ను మునివేలుపై పోసి భార్య గోవిందమ్మ ఇంటి నుండి వెలుపలికి వెళ్ళి అప్పటికే సిద్ధంగా వుంచుకున్న ఒక కర్ర చివర గుడ్డతో చుట్టబడిన దానికి నిప్పు పెట్టి ఇంటి చుట్టూ పోసిన కిరోసిన్‌కు నిప్పు అంటించింది. ఈ మంటలు మునివేలుకు అంటుకోవడంతో మునివేలు లేని ఇంట్లో వున్న నీటి క్యాన్లతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో భార్య గోవిందమ్మ భర్త మునివేలు ఇంటి నుండి బయటికి రాకుండా పెద్ద కర్రతో అడ్డుకుంది. తప్పించుకోవడానికి భర్త మునివేలు ఇంటి వెనుక పంట పొలాల్లో పరుగెత్తగా భర్తను వెంబడించిన భార్య గోవిందమ్మ పెద్ద కర్రతో వెనుక నుండి కొట్టింది. మునివేలు వేసుకున్న డ్రాయర్‌కు నిప్పు అంటుకుని వుండటంతో అతను పరిగెత్తుకొని డ్రాయర్‌ను తీసివేసి కొండ కాలువలో ప్రవహిస్తున్న నీటిలో మంటను ఆర్పుకుని గ్రామంలోకి పరుగెత్తుకుని వెళ్ళాడు. మునివేలు అరుపులు విన్న గ్రామస్తులు రాణి, ఆమె భర్త దయాళన్, రామ్మూర్తిలు ఏం జరిగిందని విచారించగా వారికి జరిగింది వివరించడంతో వారు గ్రామస్తులందరికీ విషయంను తెలియజేశారు. గ్రామానికి చెందిన మురుగేష్‌రెడ్డి, కుప్పారెడ్డి, మురుగేష్‌లు మునివేలును చికిత్స నిమిత్తం కారులో షోలింగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యంకోసం వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్ల సలహా మేరకు మునివేలును మరింత మెరుగైన చికిత్స నిమిత్తం కీల్పాకం మెడికల్ కళాశాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముని వేలు మృతి చెందాడు. తన అక్రమ సంబంధాలకు భర్త మునివేలు అడ్డుతగులుతున్నాడని భార్య గోవిందమ్మ భర్తను కిరాతకంగా హత్య చేసింది. ఈ కేసులో సమర్థవంతంగా చార్జ్‌షీట్ వేసిన అప్పటి చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి,చందోలు అభినందించారు.

# మూలపేట గ్రీన్‌ఫీల్డ్‌పోర్ట్ నిర్మాణ పనులు పునఃప్రారంభం

## భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 21 ప్రభాతవార్త:** మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టును నిర్మించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీరుస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. సోమవారం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ఆగిన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డితో కలిసి ఆయన పునఃప్రారంభించి పనులు పరిశీలించారు. వాహనంపై పోర్టు లోపలికి వెళ్లి పనులను పరిశీలించి యాజమాన్యంతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 12 నాటికి ఒక బెర్త్‌తో పోర్టును ప్రారంభించి షిప్ ల్యాండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ పోర్టు నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన వారందరికీ న్యాయం చేస్తానని మంత్రి నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వాలు మారినా ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకూడదనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు పనులు పునఃప్రారంభించడమైనదన్నారు. మూలపేట, విష్ణుచక్రం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. రీసర్వే చేసి వారికి న్యాయం చేసినట్లు చెప్పారు. పోర్టు ఉన్న ప్రాంతంలో పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. సాల్ట్ లాండ్స్ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపినట్లు చెప్పారు. ఈస్ట్‌కోస్ట్, కేంద్ర ప్రభుత్వం, ఎపిఐఐసి భూములు కలిపి ఎనిమిది వేల ఎకరాల భూమి అందుబాటులో ఉందన్నారు. భోగాపురం నుంచి మూలపేటకు ఆరు లైన్ల రోడ్డు నిర్మించి మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామని స్పష్టం చేశారు. రహదారులు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం పారిశ్రామికంగా, పర్యాటకంగాను టిన్ పిగ్గా అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, ఉపాధి కోసం వలసలు నివారించవచ్చన్నారు. మూలపేట పోర్టు వలన కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయని, పర్యాటక ప్రాజెక్టులు వస్తే ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. భూమి అందుబాటులో ఉంటే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తే మరింత మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ ప్రాంతంలో హోటల్స్ లేవని హోటల్స్ వస్తే వాటి ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. జిల్లాలో ఉన్న మత్స్యకారుల వలసలు పోకుండా ఫిషింగ్ హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వలసలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మూలపేట, విష్ణుచక్రం గ్రామ ప్రజలకు ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేసి టౌన్ షిప్ తయారు చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రామం కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తాగునీరు వంశధార నుంచి తీసుకు వస్తామని, పోర్టులో ఉద్యోగాలకు గ్రామ ప్రజలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పోర్టు యాజమాన్యానికి ఆదేశించారు. పోర్టు పునఃప్రారంభం అనంతరం ఆయన పోర్టు పనులు పరిశీలించి యాజమాన్యంతో చర్చించారు. ఈ సందర్భంలో మంత్రితో పాటు టెక్కలి ఆర్‌డిఒ కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి అనిల్ ఎండ్లూరి తదితరులు పాల్గొన్నారు.


సోమవారం మూలపేట గ్రీన్‌ఫీల్డ్‌పోర్టు నిర్మాణ పనులను పునఃప్రారంభించి పరిశీలిస్తున్న రాష్ట్ర వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

# రాష్ట్రంలో పేట్రేగిపోతున్న నేరస్తులు, ఉన్మాదులు: మాజీ మంత్రి రోజా



**నగరి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేరస్తులు, ఉన్మాదులు పెట్రేగిపోతున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోజా అన్నారు. సోమవారం నగరిపట్టణంలోని తన స్వగృహంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడపిల్లల దండులు నిద్రలేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. కూటమి నేతల అండతో కాలకేయులే రాజ్యమేలుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నివాసంలో ఉన్న నాయకుడు పెమ్మసాని అనుచరుడు నవీన్ ఒక అమ్మాయిపై దాడి చేస్తే ఆమె బ్రెయిన్ డెడ్ అయి ఆస్పత్రిలో ఉంటే ముఖ్యమంత్రికాని, ఉపముఖ్యమంత్రి కాని, హోంమంత్రి కాని, స్థానిక ఎమ్మెల్యేకాని వెళ్లి పరామర్శించలేదన్నారు. వైద్య సేవలు అందించే ప్రయత్నం చేయలేదన్నారు. పోలీసుల వ్యవస్థ ప్రజలకు రక్షణ ఇచ్చే పని పక్కన పెట్టి అధికార పార్టీ నాయకులు చెప్పే వారిపై కేసులు ఎలా బనాయించాలి, ఎలా అరెస్టు చేయాలి అనే ఆలోచిస్తున్నారన్నారు. ప్రభుత్వంలోని పెద్దలు ఎవరైనా పని చేస్తున్నా అని ప్రెస్ మీట్‌లలో అన్ని జరిగిపోయినట్లు భ్రమపెట్టే ముఖ్యమంత్రి తప్పులు బయటపడితే డైవర్స్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. 120 రోజుల్లో 74కు పైగా ఆడ పిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు. ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి అసమర్ధత, చేతకాని తనమే అన్నారు. హోంమంత్రి మహిళే అయినా రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదన్నారు. సమాధానం చెప్పాల్సిన హోం మంత్రి నేను గన్ ఎత్తుకు తిరగాలా, లాఠీ ఎత్తుకు తిరగాలా అంటూ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారన్నారు. ఆమెను గన్ ఎత్తుకు తిరగమని చెప్పలేదని తన ఆధీనంలోని పోలీసు వ్యవస్థకు స్వేచ్ఛను ఇచ్చి సరిగా పని చేయనిస్తే చాలన్నారు. ప్రజా రక్షణ పెట్టి వారిని రాజకీయ కక్ష సాధింపుకు పని చేయించకోకండన్నారు. బద్వేలు అమ్మాయి నిన్న చనిపోయిందని మొన్నటి నుంచి ఆ అమ్మాయి మృత్యువుతో పోరాడుతోందన్నారు. 10వ తరగతిలో టాపర్ అయిన దస్తగిరమ్మ కళలను విఘ్నేష్ అనే వ్యక్తి తీసుకెళ్లి తన కోరిక తీర్చుకుని కాల్చి చంపేస్తే చంద్రబాబు బావమరిది బాలకృష్ణ నడిపే అన్‌స్టాపబుల్ షోలో నవ్వుకుంటున్నారన్నారు. ప్రత్యేక ఫ్లైట్‌లో వెళ్లి రెస్ట్ తీసుకునే ముఖ్యమంత్రికి కూతురిని పోగొట్టుకున్న తల్లిని ఓదార్చడం తెలియదా అన్నారు. రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారంలో ఉన్న వీరికి ఆడ పిల్లలపై ఏ మాత్రం ప్రేమ, గౌరవం ఉన్నా దిశ చట్టాన్ని, యాప్‌ని పునరుద్ధరించాలన్నారు. మహిళా పోలీస్‌స్టేషన్లు పునరుద్ధరించాలన్నారు. మా ప్రభుత్వం వచ్చింది అందరూ గుండెలపై చేయివేసుకుని హాయిగా నిద్రపోవచ్చని ప్రమాణ స్వీకారంలో ప్రగల్భాలు పలికారని రాష్ట్రంలో నేడు ఆడ పిల్లల తండ్రులకు నిద్రలేకుండా పోయిందన్నారు. ఆడ పిల్లలు గల డిప్యూటీ సీఎం, హోంమంత్రి జనసేనా రాష్ట్రంలో మహిళల రక్షణ గురించి పట్టించుకోవాలని, ఓట్లు వేసిన ప్రజలకు న్యాయం చేయాలన్నారు.

# గుర్ల ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే..

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**విజయనగరం, అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా గుర్ల మండలంలో నెలకొన్న పరిస్థితులు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని, మానవ తప్పిదమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల్లో జిల్లాలో ఎక్కడా ఇలాంటి పరిస్థితులు దాపురించలేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపం వల్లే గుర్ల మండలంలో ఇలాంటి దారుణ పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. గత పది రోజుల్లో గుర్ల మండలంలో సుమారు పదహారు మంది మృతి చెందడం దారుణమని, దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే గుర్లలో విపరీత పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గత ఐదారు రోజులుగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు గుర్లలో కేవలం ఒక్కరే డయేరియాతో మృతి చెందినట్లుగా చెబుతున్నారని, ఇవేళ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పది మంది మృత్యువాత పడినట్లుగా చెప్తారని ఎందుకీ వ్యత్యాసమని బొత్స ప్రశ్నించారు. కేవలం గుర్ల గ్రామంలోనే డయేరియాతో పది మంది, పదహారు మంది మృతి చెందారని తాను అనడం లేదని, ఏడెనిమిది గ్రామాల్లో డయేరియాతో మృతి చెందినట్లుగా తమకు సమాచారం ఉందని ఆయనన్నారు. గుర్లలో నెలకొన్న పరిస్థితులు వారసత్వంగా వచ్చాయని, వైసీపీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చెయ్యకపోవడం వల్లే ఇలా జరిగిందని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడాన్ని బొత్స తప్పు



బట్టారు. ప్రస్తుతం గుర్లలో బాధితులకు చికిత్స అందిస్తున్న సచివాలయ భవనంతో పాటు నాడు-నేడు కింద కట్టిన పాఠశాల వైసీపీ హయాంలోనే వేసిన ఆయన గుర్తు చేశారు. ఎప్పుడూ జరగనిది ఇప్పుడు ఎందుకు జరిగిందనేది సమీక్షించుకోకుండా ఇతరుల మీద నింద వేయడం సమంజసం కాదన్నారు. రుషికొండ నిర్మాణంలో తప్పు జరిగి ఉంటే విచారణ చేయించి చర్య తీసుకోవచ్చని, ఎవరు కాదన్నారని, ఎవరు వద్దన్నారని వ్యాఖ్యానిస్తూ అసలు రుషికొండకి, గుర్ల డయేరియాకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఏడెనిమిది గ్రామాల్లో డయేరియా లాంటి వ్యాధులు విజృంభిస్తుంటే నియంత్రించలేని ఈ ప్రభుత్వం ఎందుకని నిలదీశారు. ఈ మరణాలను ఎప్పుడు ఆపుతారో చెప్పండని, ఒకవేళ చేతగాకపోతే తమకు చెబితే తాము చేసి చూపిస్తామని వ్యాఖ్యానించారు. ఆయా గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధులకు సంబంధించి తామే కలిసి ఇంటింటి సర్వేకి రాగలరా అని ప్రశ్నించారు. కారణాలేవైనా బాధిత కుటుంబాలకు తక్షణం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిడిపి, చంద్రబాబు ఇంటిపై దాడి కేసు డిసెంబరు 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ చేపట్టింది. రెండు కేసుల్లో వైఎస్‌ఆర్‌సిపి నేతలు దేవినేని అవినాష్, జోగి రమేష్ సహా పలువురి పిటిషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది.కౌంటరుకు రిజాయిండర్ దాఖలు చేస్తామని నింది తులు తరఫు న్యాయవాదులు తెలిపారు. కొంత సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. తదుపరి విచారణను సుప్రీం కోర్టు డిసెంబరు 17కి వాయిదా వేసింది.అప్పటి వరకు వారిపై తొందరపాటు చర్యలుతీసుకోవద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే వెంటనే న్యాయస్థానం దృష్టికి తేవాలని పిటిషనర్లకు ధర్మాసనం స్పష్టం చేసింది.

## తిరుమల ఆలయంమీదుగా హెలికాప్టర్ చక్కర్లు


### ఆగమశాస్త్ర విరుద్ధమంటున్న అర్చకులు



**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయమీదుగా విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం, ప్రయాణించడం ఆగమశాస్త్ర విరుద్ధం. అలాంటిది సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయానికి సమీపంలో ఓ హెలికాప్టర్ వెళ్ళింది. దీన్ని గమనించిన భక్తులు తమ మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేశారు. కొందరు భక్తులు ఈ విషయాన్ని విజిలెన్స్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. తిరుమల ఆలయం మీదుగా నోఫ్లయింగ్ జోన్ అమలు చేయాలని, ఎంతో పవిత్రత, పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవారి ఆలయంపై ఎలాంటి ఎగరడాన్ని నిషేధించాలి. గతంలో పలుమార్లు విమానాలు, హెలికాప్టర్లు కూడా ఆలయం మీదుగా ప్రయాణించాయి. గత రెండేళ్లలో విమానాలు వెళ్లడం చాలా సందర్భాలు ఉన్నాయి. ఆలయం మీదుగా, పరిసరాల్లో హెలికాప్టర్లు చక్కర్లు కొట్టడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం, మనరాష్ట్రానికి చెందిన యువ ఎంపి, కేంద్రపౌరయాన విమానశాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలని భక్తులు చెబుతున్నారు.

## చిన వెంకన్నను దర్శించుకున్న మంత్రి నాదెండ్ల

**ఏలూరు ,అక్టోబరు 21,ప్రభాతవార్త:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి పశ్చిమ గోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ద్వారకా తిరుమలలోని వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు.మంత్రిని ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నివృత్తరావు ఆలయ ఇఒ సత్యనారాయణ మూర్తి తదితరులు మంత్రిని తొలిత స్వాగతించారు. తదుపరి మంత్రి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథా చార్యులు స్వామివారి ఆలయంలో మంత్రికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వేద పండి తులు వేదాశీర్వాదంతో సత్కరించారు. పండిత శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలను మంత్రికి అందజేసారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి మంగళవారం ఏలూరు వెళ్ళి ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం అవుతారు.


సోమవారం ద్వారకా తిరుమల ఆలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సత్కరించిన ఆలయ నిర్వాహకులు

# విద్యుదాఘాతంతో చిరుత మృతి

## పళ్లు, గోళ్లు లాగేసిన వేటగాళ్లు

**చిత్తూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా యాదమరి మండలం మాదిరెడ్డిపల్లి పంచాయతీ తాళ్లమడుగు అటవీ ప్రాంతంలో వేటగాళ్ళు వేసిన కరెంటు ఉచ్చుకు ఓ మగ చిరుత చిక్కుకుని మృతి చెందింది. విద్యుత్ ఉచ్చుకు చిక్కుకుని మగ చిరుత మృతి చెంది ఐదారు రోజులు అవుతున్నప్పటికీ దీనికి సంబంధించిన సమాచారం అటవీశాఖ అధికారులకు ఆదివారం సాయంత్రం అందింది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీశాఖ అధికారి భరత్, ఫారెస్ట్ వెస్ట్ రేంజర్ బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ మోహన్‌మురళీలు హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని మృతి చెందిన మగ చిరుత మృతదేహాన్ని పరిశీలించారు. అడవి పందుల కోసం వేటగాళ్ళు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలో చిక్కుకుని మగ చిరుత మృతి చెందిందని అటవీశాఖ అధికారులు నిర్ధయించారు. చిరుత మృతదేహంకు పోస్టు



మార్టం నిర్వహించడానికి స్థానిక వెటర్నరీ డాక్టర్లు, జూ డాక్టర్లను అటవీశాఖ అధికారులు రప్పించారు. అయితే మృతి చెందిన మగ చిరుత మృతదేహం నుండి విలువైన పళ్ళు, గోళ్ళు వేటగాళ్ళు తీసుకెళ్ళి పోవడంతో చిరుత వయస్సు నిర్ధారించడానికి వీలు లేకుండా పోయిందని వెటర్నరీ డాక్టర్లు పేర్కొన్నారు.

# పోలీసు అమరవీరులకు నివాళి

**సచివాలయం,అక్టోబరు 21,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసులను స్మరిస్తూ,ప్రతి ఏడాది అక్టోబర్21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తారు. భారత్-చైనాసరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో 16వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడినీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. ఈ పవిత్ర స్థలం నుండే ఆరంభమైంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధికారులు, సిబ్బంది మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ ముద్దాడ శంకరరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బంది చేసే త్యాగాలు మరు వలేనివని అన్నారు. తమ విధులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారన్నారు.

# తిరుమల సమాచారం

## 31న దీపావళి ఆస్థానం, నవంబరు 4న నాగుల చవితి



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 31తేదీ గురువారం దీపా వళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరోజు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహిస్తారు. ఆదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులను స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటి ల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**నవంబర్ 4ననాగులచవితి,పెద్దశేషవాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నవంబర్ 4వతేదీ సోమవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.



## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలతోబాటు తమిళనాడురాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు న్యాయమూర్తులు తెలిపారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్‌భీమపాక, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేలుమని కుటుంబంతో కలిసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయాధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న అదనపు డిజి సత్యనారాయణ

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అదనపు డిజి సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలిసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికి ,స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించండి

### టిటిడికి తెలంగాణ ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, ఎంఎల్‌సి నర్సింగ్‌రావు



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు టిటిడిలో స్వీకరించడం లేదని, ఇలా ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనోభావాలు దెబ్బతింటాయని తెలంగాణ ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, ఎంఎల్‌సి బాలుమూరి వెంకటనర్సింగ్‌రావు ఆవేదన చెందారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు కళ్ళలా అన్నారని, అయితే ఇప్పుడు టిటిడిలో తెలంగాణ లేఖలు తీసుకోకపోవడం మంచిదికాదన్నారు. ఒకకన్ను పని చేయకపోతే పరిస్థితి ఏంటని అన్నారు. నిజంగా ఆంధ్రలో ప్రభుత్వం ఇలానే చేస్తే ,ఆంధ్రవాళ్ళు కూడా తెలంగాణలో వ్యాపారాలు చేసుకోవద్దని ఒకింత సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు తెలుగురాష్ట్రాలు ఒకటేనని, ప్రజల సమానమని చెప్పే నాయకులు తెలంగాణ లేఖలు ఎందుకు టిటిడిలో అనుమతించరన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుని టిటిడిలో తెలంగాణ సిఫార్సులేఖలు తీసుకుని దర్శనాలు ఇవ్వాలని కోరారు. సోమవారం ఉదయం తెలంగాణ ఎంఎల్ఏ అనిరుద్‌రెడ్డి, ఎంఎల్‌సి బాలుమూరి వెంకటనర్సింగ్‌రావు శ్రీవారిని దర్శించుకున్నారు.



## భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనాలు పార్కింగ్

### అధునాతన వాహనాలను ప్రారంభించిన అదనపు ఇఒ, జిల్లా ఎస్పీ

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు ,వారి వాహనాలు పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్‌కెల సుబ్బరాయుడు తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తులు కూడా నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడానికి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. మెరుగైన ప్రజాభద్రత ప్రతిస్పందనకు ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాలు నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఏర్పాటుచేశామన్నారు. తిరుమలలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ ధ్యేయంగా అధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అధునికంగా 12ద్విచక్రవాహనాలను తిరుమల సిఆర్‌ఒ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు,తిరుమల అదనపు ఎస్పీ ఇ.రామకృష్ణ,డిఎస్పీ విజయశేఖర్, సిఐలు హరి ప్రసాద్, విజయకుమార్,శ్రీరాముడుతో కలసి అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుమలను ఐదు జోన్లు గా విభజించి ప్రతి జోన్‌లో ఒక ట్రాఫిక్ మొబైల్ నిరంతరం ఉండేవిధంగా నియమించామన్నారు. 12 ద్విచక్రవాహనాలకు జిపిఎస్ సిస్టం, ఫ్లాష్‌లైట్, పబ్లిక్ అడ్రసింగ్ విధానం, సైరన్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలను అమర్చి ఆధునీకరించడం జరిగిందన్నారు. తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణకు, భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## తిరుమలలో మళ్లీ వాన

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో తాజాగా మరో అల్పపీడనం ఏర్పడిన ప్రభావంతో ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా సోమవారం సాయంత్రం తిరుమలలో జోరు వాన కురిసింది. ఉదయం నుండి కొంత సమయం ఎండవేడి తీవ్రత ఉన్నా ఆ తరువాత సాయంత్రం ఆకాశమేఘావృత్తమై కొద్దిసేపు సాయంత్రం జోరు వానకురిసింది. కురిసిన



వర్షానికి భక్తులు ఆలయం ముందు సంతోషం చెందారు. కురిసిన వర్షానికి ఆలయం ముందు నిరుచేరింది. సాయంత్రం వాతావరణం మారడంతో చల్లటిగాలులు వీస్తున్నాయి.

వార్త

మాట ఇవ్వడానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు. మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

-లియో టాల్‌స్టాయ్

# కష్టాల సాగులో కర్షకులు!

డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈసంపాదన ఆరాటంలో మంచి, చెడు, నీతి నియమాలన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదని చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే సెలవిచ్చారు. బడ్జెట్‌లు పరిశీలిస్తే వేలు, లక్షల కోట్లు కేటాయిస్తున్నారు, వెచ్చిస్తున్నట్లు చెప్తున్నారు. ఆ కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థం కావడంలేదు. భూమిని నమ్ముకున్న వారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగామారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయనిరాకరణ, మరోపక్క తోటిమనిషిచేస్తున్న దోపిడీకి అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు పాల్పడుతున్నారు. మరో జీవనోపాధిలేక, రాక, ఏ అవకాశం లేకనేగ్రామాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాల బాటపట్టారు. కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమందివ్యవసాయ కూలీలు, రైతులు వలస వెళ్లారో బయటపడింది. ప్రకృతి కూడా రైతుపై పగబట్టినట్టుగా వ్యవహరిస్తున్నది. అతి వృష్టి, అనావృష్టితో అతలాకుతలం అవుతున్నారు. నిన్న, మొన్నటి వరకు కుంభవృష్టి వర్షాలతో అన్నదాతలను అల్లాడించిన వర్షాలు ఇప్పటికి ఇంకా వదిలివెళ్లడం లేదు. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో మరికొన్ని ప్రాంతాల్లో రాబోయే నాలుగు రోజుల్లో వర్షాలు కురిసేఅవకాశం ఉందని వాతావరణశాఖ అప్రమత్తంచేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని సమాచారం ఇచ్చింది. అది మంగళవారం నాటికి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మరింతగా బలపడి వాయుగుండంగా మారుతుందని స్పష్టంచేసింది. బుధవారం నాటికి పశ్చిమ మధ్యబంగాళాఖాతంపై తుఫాన్‌గా మారుతుందని కూడా హెచ్చరిస్తుంది. ఇప్పుడు తెలంగాణలో వరికోతల సీజన్ ఆరంభమైంది. ఈ వర్షాలను ఎలా తట్టుకోవాలనో రైతులకు అగమ్యగోచరంగా కన్పిస్తున్నది. రైతులకు ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలుకానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందించే కార్యక్రమాన్ని ఏనాటి నుంచో ప్రారంభించారు. ఇంత చేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీల్లో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు అందుతున్నాయి? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. రుణమాఫీ హామీ ఒకరాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో అందివ్వకపోవడంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. మరొకపక్క ఈ రుణమాఫీ ఆశతో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు ఒక గుదిబండగా తయారవుతున్నది. మళ్లీ కొత్త అప్పులు పుట్టడంలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించని పరిస్థితుల నుంచి రైతులు బయట పడలేకపోతున్నారు. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతివెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం గురించి చెప్పాల్సిన పనిలేదు. నలభైశాతం మందికిపైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా 15 శాతం నుంచి 30శాతం వరకు చక్రవడ్డీలకే తెచ్చుకుంటున్నారు. మరొక పక్క రైతులకు రుణసహాయం అందించడంకోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయజోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ నాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెడుతున్నాయి. ఇందులో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. అన్నిటి కంటే ముఖ్యంగా వ్యవసాయానికి మూలమైన విత్తనాల నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతున్నది. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాలు కల్తీవో లేక నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. ఇలాంటి కారణాలెన్నో వ్యవసాయాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నాయి. భారతదేశం గ్రామాల్లో ఉందని, గ్రామ స్వరాజ్యం సాధించిన నాడే ఆ ఫలాలు సామాన్యులకు అందినట్లు మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో పాలకులు ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాత్సల్యం కాదు. వారు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని, మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.



రాచెల్

మనం ఎప్పుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఒక ఆశ నెరవేరితే మరొకటి ఉంటుంది. జీవితమే ఆశల వల. అదే దుఃఖానికి కారణం.



సెసిల్

## ప్రజావాక్కు



### ఇసుకపై సీనరేజ్ రద్దు మంచి నిర్ణయం!

రాష్ట్రంలో ఇసుక కొరత తీవ్రంగా ఉండటమే కాకుండా ధరకూడా అధికంగా ఉండటం, వరదలతో ఇసుక లభ్యత కూడా తగ్గిపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇసుకపై సీనరేజ్ రద్దు చేయడం, వాగుల్లో, వంకల్లో నుంచి స్థానిక అవసరాలకు అడ్డంకులు సృష్టించవద్దని ఆదేశాలు జారీచేయడం శుభ పరిణామం. సుప్రీంకోర్టు ఆదేశాలతో నదులనుంచి ఇసుక తరలించడానికికూడా అనేక నిబంధనలు ఉండటం, గతంలో మాదిరి కోర్టులకు తప్పులు నివేదికలుఇచ్చే దుష్ట సంప్రదాయానికి స్వస్తి పలకడం కూడా ఇసుక కొరతకు కారణంగా చెప్పాలి. అలాగే ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా నిఘా పెడితేనే రాష్ట్రఅవసరాలకు ఇసుక లభ్యత పెరుగుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### తల్లిదండ్రులు ఆలోచించండి

యూ ట్యూబ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచికన్నా చెడు ఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండాఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి.

-గర్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### పింఛను పంపిణీలో మార్పు రావాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకారణం చేతనయినా ఒక నెల వితంతు పింఛను స్వయంగా తీసుకొనకపోతే మరుసటి నెలలో బాకీ పడిన దానికి తీసుకునే అర్హతను కోల్పోతారు. రెండు నెలలుఏకారణం చేతనయినా తీసుకోనట్లయితే మూడవ నెలలో మొత్తం ఇస్తామని సిఎం చెప్పినట్టు గుర్తు. ఏ కారణం చేతనైనా ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చి ఆ నెల పింఛను తీసుకోలేని పరిస్థితులో ఉంటే మరుసటి నెల పింఛను మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలి.

-ఎన్.రామలక్ష్మి, సికిందరాబాద్

### పోలీసుల సేవలు భేష్

నేడు సమాజంలో జరిగే అనేక నేరాలను ఘోరాలను అరికట్టే వారు పోలీసులు. వారు మన కోసం నిరంతరం రాత్రింబవళ్లు శ్రమిస్తారు. మన ధన మాన ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో ఎంతో మంది పోలీసులు అసువులు బాసిన దుర్ఘటనలు ఉన్నాయి. విధిలోభాగంగా వారుఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎన్నో ఒత్తిళ్ల నడుమ తమ వృత్తికి న్యాయం చేస్తుంటారు. వారి సేవలు సమాజానికి ఎంతో ఉపయుక్తం. సామాన్యుల నుంచి అమాత్యుల వరకూ వారిసేవలను నిత్యంవినియోగించుకుంటున్నారు. ఎండా వానల నడుం కుటుంబాలను వదిలి డ్యూటీ చేస్తున్న పోలీసులకు సలాం. వారి శారీరక మానసిక ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలా పరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆరోజుల్లో కూడా స్కూల్‌అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రిపడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్ మార్క్ కనీసం నలభై శాతం కావాలి. చూసి రాతవిధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడు లాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తోపాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఉద్యోగాల భర్తీ వేగంగా జరగాలి

రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత స్థాయి సర్వీస్ అయినటువంటి గ్రూప్1తో సహా దాదాపు అన్ని పోటీ పరీక్షల్లో వివాదాలు, ఆందోళనలు, వాయిదాలు ఇటీవల సహజమైపోయాయి. దీనివల్ల ఉద్యోగార్థులు తమ విలువైన సమయం, ధనం కోల్పోవల్సి వస్తుంది. నోటిఫికేషన్ సమయంలోనే అన్ని న్యాయపరమైన సలహాలను తీసుకొని రాజ్యాంగబద్ధ సంస్థ టిజిపిఎస్‌సితో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ నుంచైనా వివాదాలు తలెత్తకుండా ఉద్యోగాల భర్తీ వేగంగా జరగాలి.

-ముత్యంరెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మాఫియా చేతుల్లో మద్యం షాపులు!

**ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మద్యం విక్రయాల యెడల ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయి. మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మద్యం నుండి వచ్చే ఆదాయమే ముఖ్యంగా భావిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు వారి కుటుంబాల రక్షణ బాధ్యతను పక్కన పెట్టాయి. విద్యార్థులను, యువకులను దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, ఆర్థిక సంక్షోభాలకు, నిరుద్యోగానికి కారణాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమించకుండా మద్యంమత్తులో పడేలా చేస్తున్నాయి. ప్రజావ్యతిరేక దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాలు ఉన్నంతకాలం మద్యం విక్రయాలు పెరుగుతూనే ఉంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు క్షీణించి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూనే ఉంటాయి. ఈ వాస్తవాన్ని గ్రహించి పేదలు, విద్యార్థి, యువజనులు మద్యం సేవించటానికి దూరంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం, అదుపులేని మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.**

**బొల్లిముంత సాంబశివరావు**

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం రాజకీయాలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా ప్రజలను మద్యానికి బానిసలను చేసి పెద్ద ఎత్తున ఆదాయం పొందటమే కాకుండా, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆలోచించకుండా మత్తులో కూరుకుపోయేలా చేస్తున్నది. మద్యపానాన్ని, విక్రయాలను అదుపు చేస్తామని ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు, వాగ్దానాలుచేస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 2017లో మద్యం ప్రైవేట్ పాలసీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పట్లో 4,380 మద్యం దుకాణాలకు టెండర్లు పిలవగా 76వేల దరఖాస్తులు వచ్చాయి. ఎక్సైజ్‌శాఖకు 474 కోట్ల ఆదాయం వచ్చింది. మద్యం షాపులను ప్రైవేట్ వ్యక్తులకు ముఖ్యంగా తన అనుయాయులకు చంద్రబాబు కట్టబెట్టారు. మంత్రుల వాటామంత్రులకు వచ్చింది. ప్రభుత్వం వేలకోట్ల రూపాయల ఆదాయం పొందింది. మద్యం షాపులు పొందిన వారు ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపులు పెట్టి ఇంటింటికి మద్యం అందించారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారింది. పేదలు కష్టపడి పొందిన డబ్బు సారాషాపులకు చేరింది. పేద కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. 2019సాధారణ ఎన్నికల ప్రచారంలోనూ, వైసీపీ ఎన్నికల ప్రణాళికలోను మద్యపాన నిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం విక్రయం, షాపులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది. మద్యం ధరలను రెట్టింపుచేసింది. మద్యం షాపులు, విక్రయాలు తగ్గించినట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం లెక్కలు చెప్పింది. ప్రభుత్వం చెప్పిన ఆధికారిక లెక్కల ప్రకారం 2018-19లో బీరు అమ్మకాలు 2.77కోట్ల కేసులుంటే, 2022-23నాటికి 1.16కోట్లకు పడిపోయింది. ఐఎంఎల్ అమ్మకాలు 3.84 కోట్ల కేసుల నుంచి 3.35 కోట్ల కేసులకు తగ్గాయి. ఇవి వైసీపీ ప్రభుత్వం చెప్పేలెక్కలు. ప్రభుత్వం చెప్పినట్లు విక్రయాలు తగ్గితే వచ్చే ఆదాయం తగ్గాలి. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ పాలనలో 72,284 కోట్ల ఆదాయం లభించగా, 2019-24 వరకు వైసీపీ ప్రభుత్వపాలనలో కోటి,10లక్షలకు చేరింది. 2018-19 సంవత్సరంలో మద్యం ద్వారా ఆదాయం 20.128 కోట్లుగా ఉంటే 2022-23 నాటికి 28.113 కోట్ల రూపాయలకు పెరిగింది. దీన్ని గమనించినప్పుడు మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందే కాని తగ్గలేదు. దశలవారి మద్యనిషేధం మాటే క్రమంగా ప్రభుత్వం మర్చిపోయింది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చిందని, మద్యం ధరలను విపరీతంగా పెంచిందని, పేదల సంపాదన అంతా మద్యం షాపులకే పోతున్నదని, అనేక కుంభకోణాలు జరిగాయని 2024 సాధారణ ఎన్నికల్లో ప్రచారంచేసి, కూటమి అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని, నాణ్యమైన మద్యాన్ని చౌకగా అందిస్తామని, కుంభకోణాలపై విచారణ జరిపిస్తామని కూటమి నాయకులందరూ చెప్పారు. మద్యంతో పాటు అనేక వాగ్దానాలు చేసి కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీ స్థానంలో కొత్త పాలసీని ప్రకటించింది. ప్రభుత్వ నిర్వహణలో ఉన్నమద్యం దుకాణాలను రద్దుచేసింది. 2017 నాటి ప్రైవేట్ మద్యం పాలసీని ప్రకటించింది. వేలంపాటల నిర్ణయం తీసుకుని 3,396 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. 90వేల దాకా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ద్వారా రెండు వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్కో దరఖాస్తుకు తిరిగి చెల్లించని ఫీజు 2లక్షలు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు.



మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను బట్టి నాలుగు శ్లాబుల్లో లైసెన్స్ రుసుం నిర్ణయించారు. తొలి సంవత్సరం 19వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో 50 లక్షలు, ఐదు లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో 85 లక్షలు రుసుం చెల్లించాలి. రెండవ సంవత్సరం 10 శాతం పెంచి వసూలుచేస్తారు. రిటైల్ వ్యాపారం చేసే లైసెన్స్‌దారులకు 20శాతం మేర మార్జిన్ ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ 17నుంచి కొత్త మద్యంపాలసీ అమల్లోకి వస్తుంది. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారుప్రభుత్వ కమీషన్‌గా 30 శాతం ఇవ్వాలి. లైసెన్సులు ఏకపక్షంగా దక్కించుకునేందుకు టిడిపి ఎంపిలు, ఎంఎల్‌ఏలు టెండర్లు వేసిన వారిపై బెదిరింపులకు దిగారు. అనేక జిల్లాల్లోని ఎంఎల్‌ఏలు మద్యం దుకాణాలు పొందినవారు 30శాతం కమిషన్ ఇవ్వాలని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు. ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం భారతదేశంలో ప్రతి వ్యక్తి ఆల్కహాల్ వినియోగం 1919లో 5 లీటర్లు ఉండగా, 2023 నాటికి 7 లీటర్లుగా ఉంది. దేశవ్యాప్తంగా మద్యం ఆదాయం 45 బిలియన్ల అమెరికా డాలర్లు. ప్రపంచంలో 8వ అతిపెద్ద ఆల్కహాల్ మార్కెట్‌గా భారతదేశం ఉంది. భారతదేశంలో మద్యపానం సేవించటం వలన ప్రతి లక్ష జనాభాలో 38.5మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మద్యం సేవించటానికి, అమ్మకాలకు ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే, మద్యం సేవించటానికి 18-21 సంవత్సరాలు నిండని బాలలకు ఎవరైనా మద్యం అమ్మితే, ఆ అమ్మకందారుకు 7సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్షరూపాయల జరిమానా లేక రెండూ విధించవచ్చు. దేశంలో 30లక్షలమంది మైనర్లు మద్యానికి బానిసలు అయ్యారని నేషనల్ డ్రగ్ డిపెండెన్స్ ట్రీట్‌మెంట్ సెంటర్ (ఎన్‌డీడీటీసీ), ఎయిమ్స్, ఢిల్లీల ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మాత్రిత్వశాఖ 2021లో నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో పిల్లల మద్యపానం విషయంలో అనేకవిషయాలు వెల్లడిఅయ్యాయి. దక్షిణాది రాష్ట్రాల్లో 45 శాతం మద్యం సేవిస్తున్నారని మరో అంచనా. ప్రభుత్వాలు, వాటి ఆదాయంలో 6 వంతు ఎక్సైజ్ సుంకం ద్వారానే పొందుతున్నాయి. మద్యం సేవించటం ప్రజల వ్యక్తిగత బలహీనత. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే వారిని ప్రజలు చిన్నచూపు చూసేవారు. గ్రామీణ ప్రాంతంలో తాటి, ఈత కల్లు సీజనల్ వారీగా లభించేది. ఆ కల్లును మాత్రమే కొందరు సేవించేవారు. ఈ కల్లు హానికరమైంది కాకపోగా, కొన్ని ఔషధ గుణాలు కూడా కలిగి ఉంది. గ్రామీణ గీత వృత్తిదారులకు కొన్ని రోజులు ఉపాధి కల్పించింది. అటవీ ప్రాంతంలో గిరిజనులు జీలుగు చెట్ల నుంచి లభించే కల్లు తాగేవారు. నేడు సంప్రదాయ మద్య పానీయాల స్థానంలో సారా, బ్రాందిలాంటి మద్యం దేశం, రాష్ట్రంలో విస్తృత విక్ర యాలు జరుగుతున్నాయి. ప్రజలు మద్యం సేవించటానికి ఏ ప్రభుత్వం ప్రోత్సహించకూడదు. మద్యం ప్రమాదకరమని, ప్రాణాలకు ముప్పుతెస్తుందని తెలిసి కూడా చంద్రబాబు ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వటమే కాకుండా, తక్కువ ధరలకు ఆహార వస్తువులు అందించకుండా, మద్యం మాత్రం తక్కువ ధరలకే అందిస్తానని చెబుతూ మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నది. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వటం లేదు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు మద్యం అమ్మకం నేరమని తెలిసినా దాన్ని షాపు యజమానులు పట్టించుకోకుండా విక్రయిస్తున్నారు. ప్రభుత్వాలు చట్టం అమలు చేసే బాధ్యత నుంచి తప్పుకున్నాయి. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మద్యం విక్రయాల యెడల ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయి. మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మద్యం నుండి వచ్చే ఆదాయమే ముఖ్యంగా భావిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు వారి కుటుంబాల రక్షణ బాధ్యతను పక్కన పెట్టాయి. విద్యార్థులను, యువకులను దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, ఆర్థిక సంక్షోభాలకు, నిరుద్యోగానికి కారణాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమించకుండా మద్యం మత్తులో పడేలా చేస్తున్నాయి. ప్రజా వ్యతిరేక దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యంవహించే ప్రభుత్వాలు ఉన్నంత కాలం మద్యం విక్రయాలు పెరుగుతూనే ఉంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు క్షీణించి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూనే ఉంటాయి. ఈవాస్తవాన్ని గ్రహించి పేదలు, విద్యార్థి, యువ జనులు మద్యం సేవించటానికి దూరంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం, అదుపు లేని మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. ●

# విద్యుత్ లేని గృహం సూర్యుడు లేని భూగ్రహమే!

**డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**

విద్యుత్ వెలుగుల్లేని గృహం సూర్యుడు లేని భూగ్రహంతో సమానం. డిజిటల్ యుగంలో మనుషుల్ని నడిపే ఏకైక సాధనం శక్తిమాత్రమే. స్మార్ట్‌ఫోన్ పలకాలన్నా, కరెంట్ బల్బు వెలుగులు చిమ్మాలన్నా, టీవీ బొమ్మ ఆడాలన్నా, విశ్వాన్ని కుగ్రామం చేయాలన్నా, ప్రగతి పరుగులు పెట్టాలన్నా, పరిశ్రమలు ఉత్పత్తి చేయాలన్నా, ప్రపంచ మానవాళి ఊపిరి పీల్చాలన్నా, కావలసింది ఏదో ఒకశక్తి రూపం, సర్వ కార్యసాధనం. అది ప్రత్యామ్నాయమే లేని ప్రగతి రథం. పవర్ లేని జీవితం చీకటిమయం. నాటి రాతియుగంనుంచి నేటి నానో డిజిటల్ యుగం వరకు వనరులను నడిపించేది శకి లేదా విద్యుత్ ఒక్కటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 850మిలియన్ల ప్రజలకు విద్యుత్ సదుపాయం లేదని, 3.5బిలియన్ల ప్రజలకు క్లీన్ కుకింగ్ ఎనర్జీ అందుబాటులో లేదని తెలుస్తున్నది. ఆధునిక మానవుని దినచర్యలో అనుక్షణం శక్తివినియోగం తప్పనిసరి. తలసరి శక్తి వినియోగం ఆధారంగా దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆధునిక స్థితికి ప్రపంచం చేరినరోజులివి. దేశంలోని జనాభా సగటున వాడేశక్తి పరిమాణాన్ని బట్టి దేశ సంపన్నత లేదా ప్రగతి రేటు వివరించబడుతున్నది. శక్తి ఉత్పత్తి, వాడకం, సేవల విస్తరణతో దేశభవిష్యత్తు నిర్వచించబడుతుంది. భూమాతకు ప్రసాదించిన అతి గొప్ప సహజ శక్తి వనరు సూర్యుడే. శక్తి వనరుల్లో తరిగే సాంప్రదాయ (పునరుత్పాదకం కాలేని)నాన్ రెన్యువబుల్ శిలాజ ఇంధనాలు (బొగ్గు, వంటచెరుకు, పెట్రోలియం సహజ వాయువు లాంటివి), తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలు (సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి, భూఉష్ణం, బయోమాస్ లాంటివి) ఉంటాయి. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, రవాణా, వ్యవసాయం, గృహోపకరాలు వంటి రంగాల్లో శక్తి వినియోగమే వాటికి ప్రాణ సమానం. విద్యుచ్ఛక్తితోనే గ్రామీణ వ్యవసాయాధార ప్రగతి సైతం సుసాధ్యపడుతుంది. తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధన వినియోగం జరుగుతున్నప్పటికీ వీటితో పర్యావరణానికి, జీవ మనుగడకు హాని కలుగుట అనివార్యమేని గమనించాలి. శిలాజ ఇంధనాల వాడకంతో అడవుల నరికివేత, ఇంధన నిల్వలు తరుగుతూ కొరత ఏర్పడటం, పర్యావరణ కాలుష్యం అనారోగ్యం, జీవవైవిధ్యానికి విఘాతం లాంటి దుష్ఫలితాలు ఏర్పడుతాయి. శిలాజ ఇంధన వినియోగాలను తగ్గిస్తూ, భవిష్యత్తులో ఆశాజనకమైన పర్యావరణహిత సాంప్రదాయేతర పునరుత్పత్తి చేయదగిన శక్తి వనరుల వాడకాన్ని ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి వనరుల వాడకం, శక్తి ఉత్పత్తి, ఇంధన వనరులను ఆదా చేస్తూ వినియోగించడం, శక్తి ప్రాధాన్యతలను వివరించడం లాంటి అనేకఅంశాలను సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా 22 అక్టోబర్ రోజున ప్రపంచ శక్తి దినం పాటిస్తారు. ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చరిత్ర డార్జిలింగ్‌లో 1897లో ప్రారంభమైంది. 1902లో ప్రథమ హైడ్రోపవర్ స్టేషన్ శివ సముద్రం, కర్ణాటకలో వెలిసింది. స్వాతంత్య్రానంతరం శక్తిమంత్రిత్వశాఖ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రవాణా, పంపిణీ చేయడం పెద్దఎత్తున ప్రారంభమైంది. యన్‌టిపిసి, యన్‌హెచ్‌పిసి, యన్ఈఈపిసిఓ, పిజిసిఐయల్, యన్‌పిజి లాంటి కేంద్రప్రభుత్వ విద్యుత్ సంస్థలు క్రియాశీలంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణా, పంపిణీల పనిచేస్తున్నాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ, పవర్ ప్రొడక్షన్‌కు సహకరిస్తోంది. విద్యుత్‌ను ఆదాచేయడం ఉత్పత్తి చేయడంతో సమానమని ప్రతి ఒక్కరు భావించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని విచక్షణతో తగ్గించాలి. గృహాల్లో వ్యర్థంగా నడుస్తున్న ఫ్యాన్లు, లైట్లు, ఎసి, నీటి కులాయిలను ఆపేయాలి. వాహనాలను కాలక్షేప పనులకు వినియోగించరాదు. ప్రజారవాణాను అధికంగా వాడుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించుకునే యల్ఈడి బల్బులను, శక్తినిఆదా చేసేఫ్రిజ్, ఎసి, వాషింగ్ మిషిన్లను వాడాలి. శక్తివినియోగం తక్కువగా ఉండే దినచర్యను పాటించాలి. గీజర్ల వాడకాన్ని వీలైనంత తగ్గించాలి. ఇంటిని ఫాల్స్‌రూఫింగ్ చేయించాలి. విద్యుత్‌ను ఉచితంగా అందిస్తే వ్యర్థం ఎక్కువ అవుతుంది. ఇంటి నిర్మాణంలో మెళకువలతో విద్యుత్ వాడకాన్నితగ్గించవచ్చు. శిలాజ ఇంధనాలను పొదుపుచేస్తే, కాలుష్యాన్ని తగ్గించినట్లే అని గర్వపడాలి. ప్రపంచ జనాభాలో 13శాతం మందికి విద్యుత్ అందడం లేదని తెలుసుకొని విలాసాల కోసం విద్యుత్‌ను అనవసరంగా వ్యర్థంచేయరాదు. పవర్ లేని సమాజం ఆర్థిక సంక్షోభంలో అవస్థలు పడుతుందని తెలుసుకోవాలి. ●

# విద్యారంగం ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలి

**తండ ప్రభాకర్ గౌడ్**

సర్కారు బడుల్లో పిల్లలు తగ్గడానికి ఎవరు కారణమని టీచర్లను పాలకులు ప్రశ్నిస్తున్నారు. టీచర్లు తమ పిల్లలను తాము బోధించే బడిలో ఎందుకు చదివించడం లేదు? తమ బోధనపై తమకే నమ్మకం లేదా? అంటూ టీచర్లను ఆత్మరక్షణలోకి నెడుతున్నారు. ఈ ప్రశ్నలు అనేక సంవత్సరాల నుండి వస్తూనే ఉన్నాయి. కానీ ప్రశ్నించే వారు సమస్య మూలాల్లోకి వెళ్లి ఆలోచించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పాలకులదూరదృష్టి లోపం వల్ల పాఠశాల విద్య 'వధ్యశిల'పైకి చేరింది. ఎలాంటి ప్రణాళిక, ముందుచూపు లేకుండా తామరతంపరగా 18 రకాల మేనే జ్మెంట్లలో 41వేల 369 పాఠశాలలను స్థాపించారు. వీటిలో తాగునీరు, టాయిలెట్ లాంటి కనీస సదుపాయాలను పట్టిం చుకోలేదు. మరోవైపు ప్రైవేట్ రంగంలో బడ్జెట్ పాఠశాలలు మొదలుకొని కార్పొరేట్ కాన్వెంట్ల వరకు దశాబ్దాల క్రితమే గురుకుల విధానం వైపుమరలాయి. రాష్ట్రంలో ఉన్న 26వేల 257 లోకల్ బాడీ, ప్రభుత్వపాఠశాలల్లో నేటికీ మధ్యాహ్నభోజనం, రాగిజావతోనే సరిపెడుతున్నారు. 750 మందికిపైగా విద్యార్థులు గల 85 హైస్కూలు, 51 నుండి 750 మంది విద్యార్థులు గల 272 లోకల్ బాడీ ప్రభుత్వ హైస్కూళ్లను నేటికీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చలేక పోవడం ప్రభుత్వాల విధాన లోపాన్ని, వైఫల్యాన్ని ఎత్తి చూపుతూఉంది. నేడు తల్లిదండ్రుల ఆలోచన విధానం డేస్కూళ్ల నుండి హాస్టల్ వైపు మళ్లింది. ఉన్నత ఆదాయ వర్గాలు ఎప్పుడూ తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించగా, క్రమంగా పైకి వస్తున్న దిగువ, మధ్యతరగతి, వర్గాల ప్రజలు తమ పిల్లలను కూడా రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చేర్పిస్తున్నారు. ప్రజల ఆదాయ స్థాయిలు పెరగడం, తోటివారిని అనుకరించడం, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో మంచినీరు, టాయిలెట్లు వంటి కనీస సదుపాయాల కొరత, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన లేకపోవడం, టీచర్ల కొరత, కొన్ని సామాజిక వర్గాల పిల్లలు ప్రైవేట్‌కు వెళుతూ ఉండ డం, హాస్టల్ వసతి లేకపోవడం, పరిశుభ్రత లోపించడం, ఐఐటి, నీట్, ఒలంపియాడ్ వంటి ఫౌండేషన్ కోర్సులు లేకపోవడం, క్రీడా సదుపాయాల కొరత, వంటి కారణాల వల్లేగాక నేటి సెల్‌ఫోన్ యుగంలో 'ఇంటికంటే గురుకులం పదిలం' అన్న భావన తల్లిదండ్రుల్లో ఏర్పడింది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామంటున్న



పాలకులు ఈ సమస్యను గుర్తించాలి. ఇప్పటికే 1000కి పైగా ఉన్న గురుకులాలకు తోడు 28సమీకృత గురుకులాలను ఐదువేలకోట్ల రూపాయల ఖర్చుతో స్థాపిస్తూ ఉన్నారు. కానీ 1,07,259 మంది టీచర్లతో 21 లక్షల 50వేల 626 మంది విద్యార్థులు గల లోకల్ బాడీ, ప్రభుత్వ పాఠశాలల గతి ఏం కావాలి? ఈ పాఠశాలల నుండి విద్యార్థుల వలస రేటు పెరిగింది. ఇతర 16 రకాల యాజమాన్య పాఠశాలలకు ప్రభుత్వం కొత్తగా పెడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు అవసరమైన విద్యార్థులను అందించే వనరుగా గ్రామీణ బడులు మారాయి. మొత్తం 26,287 మండల పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో 100 లోపు విద్యార్థులు గల పాఠశాలలు 20920 ఉన్నాయంటే సమస్య తీవ్రత ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఏ క్షణం రేషన లైజేషన్ జరిగినా వేలాదిమంది టీచర్లు మిగులు తేలుతారు. మరి ఈపాఠశాలలను బాగు చేయకుంటే విద్యపై పెడుతున్న ఖర్చు వృధాఅవుతుంది. వచ్చే ఫిబ్రవరి2025 డిఎస్సీ టీచర్లను ఎక్కడ నియమిస్తారు ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాలల నిర్మాణాలపై వెచ్చించిన ధనం ఎంఒఎమ్‌బి కింద చేస్తున్న వ్యయం వృధా అవుతాయి. నాలుగు లేదా ఐదు సంవత్సరాలలో విద్యార్థుల సంఖ్యతగ్గితే ప్రస్తుత టీచర్లను ఎలా సర్దు బాటు చేస్తారో ఆలోచించాలి. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన విద్యాకమిషన్, గ్రామీణ పాఠశాలల ప్రస్తుతస్థితి, భవిష్యత్తు పై ఆలోచన చేయాలి. ప్రతి మండలంలో విద్యార్థులసంఖ్య అధికంగా గల రెండు లేదామూడు లోకల్‌బాడీ, ప్రభుత్వం హైస్కూళ్లను 'యంగ్ ఇండియా జిల్లా ప్రజాపరిషత్ లేదా ప్రభుత్వ రెసిడెన్షియల్ సమీకృత గురుకుల పాఠశాలలుగా' మార్చి అంతర్జాతీయస్థాయిలో అన్నివసతులు కల్పించాలి. ఇప్పటికే గల భవనాలు వసతులను విస్తరించి వచ్చే విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్థానిక సంస్థలకు అవసరమైన మార్గనిర్దేశం, నిధుల కేటాయింపు చేయాలి. ప్రస్తుత ఉపాధ్యాయులని బదలీల ద్వారా ఈ పాఠశాలలకు కేటాయించాలి. ఎన్ఇపి 2020కి అనుగుణంగా చేయబోతున్న విద్యాప్రక్షాళనలో భాగంగా ఈ మార్పులు తీసుకురావాలి. సమస్యను గుర్తించకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులను నిందించడం సరైనది కాదు. సరైన పర్యవేక్షణ ద్వారా ఉద్యోగుల నుండి ఉత్పాదకత రాబట్టడం యాజమాన్యం బాధ్యత. ప్రైవేట్ రంగం అనుసరిస్తున్న పోటీతత్వం, నూతన పర్యవేక్షణ విధానాలు, కొత్త బోధనా విధానాలను ఎప్పటికప్పుడు ప్రవేశపెడుతూ విద్యారంగాన్ని గాడిలో పెట్టాలి. ●

# భారత్-చైనా సరిహద్దుల్లో
# పెట్రోలింగ్‌కు ఒప్పందం



## శాంతి సామరస్య వాతావరణం కోసం ఇరుదేశాల కసరత్తులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** అంతర్జాతీయ సరిహద్దు, వాస్తవాధీనరేఖవెంబడి పెట్రోలింగ్ నిర్వహించేందుకు భారత్‌చైనాలమధ్య ఒప్పందం జరిగింది. దీనితో 2020 నుంచి పెరుగుతున్న ఉద్రిక్తతలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లవుతుంది. అలాగే సైనికదళాలు కూడా స్వేచ్ఛగా వెనక్కి వచ్చేందుకు మార్గం ఏర్పడుతున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళుతున్న క్రమంలో ఈఒప్పందం జరగడం శుభపరిణామమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం దేప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు వీలు కలుగుతోంది. దౌత్యపరమైనా, మిలిటరీ సంప్రదింపులు రెండువైపులా కొనసాగాయని, అనేక రౌండ్లచర్చలు జరిగిన తర్వాత ఈ ఒప్పందానికి మార్గం ఏర్పడటం రెండుదేశాలమధ్య సంబంధాలు మెరుగుదలకు నిదర్శనమని విదేశాంగ కార్యదర్శి అన్నారు. భారత్ చైనా సరిహద్దుప్రాంతాల్లో నిత్యం పెట్రోలింగ్ నిర్వహించేందుకు ఈ ఒప్పందం అత్యంత కీలకంగా ఉంటుందన్నారు. రెండుదేశాలమధ్య సైనికదళాల పరంగా ఉద్రిక్తతలు సడలించేందుకు అనేక దఫాలుగా చర్చలుజరిగాయి. సరిహద్దుప్రాంతాల్లోనే ఈ చర్చలు జరగడం గమనార్హం.

చివరకు సరిహద్దుప్రాంతంలో కీలక ప్రాంతాల్లో రెండువైపులా గస్తీ తిరిగేందుకు అంగీకారం కుదిరింది. 2020 నుంచి ఈ ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. బ్రిక్స్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో ఈకీలక ఒప్పందం జరగడం భారత్‌చైనా సంబంధాల్లో కొత్త శకానికి నాంది పలికినట్లయింది. ఈఏడాది ఆగస్టు 29వ తేదీనే చిట్టచివరి ఇండోచైనా సరిహద్దు వ్యవహారాల సమావేశం జరిగింది. ఎల్ఎసివద్ద నెలకొన్న సమస్యలపై రెండువైపులా నిష్పాక్షికమైన, పారదర్శకతతో కూడిన చర్చలుజరిగాయని తేలింది. శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు ఈచర్చలు దోహదంచేస్తాయని భారత్ అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే భారత్ ఆర్మీచీఫ్‌జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ రెండువైపులా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పట్ల సానుకూల సంకేతాలు వస్తున్నాయని, దౌత్యపరంగా కూడా చర్చలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. అయితే క్షేత్రస్థాయిలో వీటిని అమలుచేయడం అనేది రెండుదేశాల మిలిటరీ కమాండర్లపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. భారత్, చైనా మిలిటరీ కమాండర్లుకూడా ఈ పరిస్థితులపై నిరంతరం చర్చలుజరుపుతున్నారు. తూర్పు లడక్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతలు సడలించేందుకు అత్యవసరప్రాతిపదికన శాంతి, సామరస్య వాతావరణం అక్కడ నెలకొల్పే లక్ష్యంతోనే ఈచర్చలుసాగాయి. కొన్ని ఏరియాల్లో ఇప్పటికీ సైనికదళాల ఉపసంహారణ జరగలేదు. భారత్‌చైనా దళాలు గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతంలో ఉపసంహారణ జరిగిన తర్వాత కూడా పరిస్థితుల యధాస్థితికి వచ్చాయి. సెప్టెంబరు 2022లో ఉపసంహారణ జరిగినా మళ్లీ చైనా దళాలు యధావిధిగా అక్కడ మొహరించాయి.

భారత్‌ప్రాదేశిక ప్రాంతంలో భారీ స్థాయిలో మైదాన ప్రాంతాలను ఆక్రమించుకున్నట్లు చెప్పుకుంటున్నాయి. దేప్సాంగ్ మైదాన ప్రాంతాల్లోని ఉత్తరభాగంలో ఇప్పటికీ చైనా దళాలు మొహరించే ఉన్నాయి. 2020 జూన్‌నెలలోనే తూర్పు లడక్ ప్రాంతంలోని గల్వాన్‌లో తీవ్రస్థాయి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణలోనే 20 మంది భారత సైనికులు మరణించారు.

40 మందికిపైగా చైనా సైనికులు కూడా మృతిచెందారు. మరికొందరు తీవ్ర గాయాల పాలయినట్లు అప్పట్లో వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. అప్పటినుంచే తీవ్రస్థాయికి చేరిన ఉద్రిక్తతలు ఇపుడు తాజా ఒప్పందంతో పూర్తిగా సద్దుమణుగుతాయన్న భావన సర్వత్రా వినిపిస్తోంది.



# నువ్వు మాకు రాజు కాదు
## ఆదివాసీ సెనేటర్ లిడియా థోర్పే
### ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బ్రిటన్ రాజు చార్లెస్‌కు అవమానం

**క్యాన్‌బెర్రా, అక్టోబరు 21:** బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో అనుకోని సంఘటన ఎదురైంది. అవమానం జరిగింది. ఆ దేశానికి అధికారికంగా పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడటం పూర్తయిన వెంటనే స్థానిక ఆదివాసీ సెనేటర్ లిడియా థోర్పే రాచరికానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. 'మా భూమిని తిరిగి ఇచ్చేయండి. మా నుంచి దోచుకొన్నవి మొత్తం వాపస్ ఇవ్వండి. ఇది మీ భూమి కాదు.. మీరు మా రాజూ కాదు. ఆస్ట్రేలియా ఆదివాసీలపై ఐరోపా వలసదారులు నరమేధానికి పాల్పడ్డారు' అని ఆమె దాదాపు పెద్దపెద్దగా కేకలు వేశారు. వలస విధానాన్ని థోర్పే ఎప్పుడూ వ్యతిరేకిస్తారని పేరుంది.

2022లో థోర్పే ప్రమాణ స్వీకార సమయంలో కూడా వలస రాజ్యపాలకురాలంటూ క్వీన్ ఎలిజిబెత్-2ను అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నాటి ఛాంబర్ ప్రెసిడెంట్ సులిన్స్ ఆమెను ఉద్దేశించి 'సెనేటర్ థోర్పే.. మీరు ప్రమాణస్వీకారం కార్డులో ప్రచురించిన అంశాన్ని మాత్రమే చదవాలి' అని సరిచేశారు. ఆస్ట్రేలియా రాణి హోదానుంచి క్వీన్ ఎలిజిబెత్-2ను తప్పించి.. పార్లమెంట్ సభ్యులు ఎన్నుకొన్న వారిని నియమించేలా 1999లో ఓటింగ్ జరిగింది. నాడు స్వల్ప మెజార్టీతో ఈ తీర్మానం వీగిపోయింది. మరోవైపు దేశంలో ఆదివాసీ కన్సల్టేటివ్ అసెంబ్లీ ఏర్పాటుకు తీర్మానాన్ని కూడా 2023లో పార్లమెంట్ భారీ మెజారిటీ తిరస్కరించింది.

ఆస్ట్రేలియా దాదాపు 100 యేళ్లకుపైగా బ్రిటన్ వలస రాజ్యంగా ఉంది. ఈ సమయంలో వేలమంది ఆదివాసీ ఆస్ట్రేలియన్లు హత్యలకు గురయ్యారు. ఆ తర్వాత 1901లో ఆ దేశం అప్రకటిత స్వాతంత్ర్యం సాధించింది. కానీ, పూర్తిస్థాయి రిపబ్లిక్‌గా ఏర్పడలేదు. ప్రస్తుతం దానికి కింగ్‌ఛార్లెస్-3 రాజుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ఆస్ట్రేలియా, సమవో దేశాల్లో 9 రోజుల పర్యటన మొదలు పెట్టారు.




## అసంతృప్తి జ్వాలలతోనే అజ్‌సూ 8 సీట్లలో పోటీ

**రాంచి, అక్టోబరు 21:** ఎన్నికలసందడి నెలకొన్న జార్ఖండ్‌లో అల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (అజ్‌సూ) మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులనుప్రకటించింది. సీట్ల కేటాయింపులపై బిజెపితో తీవ్ర అసంతృప్తితో ఉన్నప్పటికీ ముందు ఎనిమిది స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటించింది. సీట్లకేటాయింపుల ఒప్పందం ప్రకారం ఎన్డీయే మిత్రపక్షాలు అజ్‌సూ పార్టీ పదిస్థానాల్లో పోటీచేయాలి. జెడియు రెండు, ఎల్జేపి ఒకటి, కాషాయం పార్టీ 68 స్థానాల్లోను పోటీచేయాల్సి ఉంటుంది. అజ్‌సూ పార్టీ చీఫ్ సుదేష్ మహతో తన సాంప్రదాయక సీటు సిల్లీనుంచేపోటీచేస్తున్నారు. మరో సీనియర్ నాయకుడు లంబోదర్ మహతో గోమియా స్థానంనుంచి పోటీచేస్తారు.

గిరిధ్ ఎంపి చంద్ర ప్రకాష్ చౌదరి సతీమణి సునీత చౌదరి రామ్‌ఘర్‌నుంచి మాజీ ఎమ్మెల్యే కమల్‌కిశోర్ భగత్ సతీమణి నీరుశాంతిభగత్ లోహర్‌డాగానుంచి పోటీచేయున్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే రామచంద్ర సాహిస్ జుగ్సలాయ్‌నుంచి పోటీచేస్తే నిర్మల్ మహతో మండునుంచి పోటీచేస్తారు.

# గండేర్‌బాల్‌ప్రాంతంలో ఉగ్రవాదుల దాడి
## ఆరుగురు కార్మికులు, వైద్యుడుమృతి



**శ్రీనగర్, అక్టోబరు 21:** రాష్ట్రంలోని గండేర్‌బాల్ జిల్లాలో గత రాత్రి జరిగిన ఉగ్రమూకల దాడిలో ఆరుగురు నిర్మాణరంగ కార్మికులతోపాటు ఒక వైద్యుడు కూడా అకాల మృత్యువు పాలయ్యారు. ఉగ్రవాదులు ప్రైవేటు కంపెనీ హౌసింగ్ కార్మికులపై దాడులు జరపడంతో ఈఘోరం జరిగింది. వారంతాకూడా ఒక టన్నెల్ నిర్మాణంలో పనులు చేస్తున్నారు. ఈసంఘటన జరిగినవెంటనే ఆర్మీ, పోలీసులు ఈ ప్రాంతం మొత్తం మూసివేసి గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. స్థానికులు, స్థానికేతరులు కూడా ఈ క్యాంప్ సైట్‌లోకి వచ్చారు. ఇద్దరు ఉగ్రవాదులు ఈ కాల్పులకు తెగబడినట్లు తెలుస్తోంది. మృతులు డాక్టర్ షానవాజ్ కాశ్మీర్‌లోని బుద్గాం సమీపంలోని నయిద్‌గామ్ ప్రాంతానికి చెందినవారుకాగా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు చెందిన గుర్మీత్ సింగ్, మధ్యప్రదేశ్‌నుంచి అనిల్‌కుమార్ శుక్లా, డిజైనర్‌గా జమ్మునుంచి వచ్చిన శశి అబ్రాల్‌లు కూడా మృతుల్లో ఉన్నారు. వీరుకాకుండా సేఫ్టీమేనేజర్ కలీమ్, బీహార్‌నుంచి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఉగ్రవాదులు వెంట తెచ్చిన ఇన్సాస్ రైఫిల్‌ను వదిలేసి వెళ్లిపోయారు. కంపెనీకి చెందిన రెండు వాహనాలను కూడా దగ్ధంచేసారు. పోలీసులు మీడియాను సైతం ఆప్రాంతానికి అనుమతించలేదు. మనిగామ్ అంటే 50 కీలోమీటర్ల దూరంలోనే నిలిపివేసారు. జమ్ముకాశ్మీర్ కొత్త ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇదొక ఘోరమైన పిరికిపందల దాడి అని స్థానికే తరులపై కార్మికులపై కావాలనే దాడులుచేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. వీరంతా రాష్ట్రానికి అవసరమైన కీలక మౌలికవనరుల ప్రాజెక్టులో పనిచేస్తున్నారని, ఇద్దరు చనిపోగా మరో ముగ్గురు ఈ మిలిటెంట్ల దాడిలో తీవ్రగాయాలపాలయి చికిత్సపొందుతూ చనిపోయారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, నిరాయుధులైన అమాయక ప్రజలపై దాడులుచేయడం అత్యంత దయనీయమని అన్నారు.

జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని, ఆర్మీ, భద్రతా బలగాలు కూడా స్వేచ్ఛగా విధులు నిర్వహించవచ్చన్నారు. బాధ్యులైనవారు శిక్షకు గురవక తప్పదని హెచ్చరించారు. కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ కూడా ఘోరమైన దాడి అని పేర్కొన్నారు. అమాయకులైన కార్మికులు కీలక ప్రాజెక్టులో పనిచేస్తుంటేహత్యచేసారని అన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని సోనామార్గ్‌లో గగన్‌గిర్ ప్రాజెక్టు కార్మికులపై దాడులుచేసి హతమార్చారని అన్నారు. దేశం మొత్తం ఇలాంటిఘోరమైన దాడులకు వ్యతిరేకమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి అమానవీయ చర్యలకు తావులేదని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్‌కు చెందిన ఒక కార్మికుడి మృతదేహాన్ని షోపియన్ జిల్లాలో గుర్తించారు. ఆతని శరీరంపై బుల్లెట్ గాయాలున్నట్లు తెలిపారు. ఇటీవలికాలంలోజరిగిన అన్ని దాడులకంటే ఘోరమైన దాడిగా ఈ దాడి అని ఓమర్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే ఈ దాడులు జరగడం విచారకరమని ఆయన అన్నారు.

# జార్ఖండ్ కొత్త డిజిపిగా అజయ్‌కుమార్ సింగ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కేంద్ర ఎన్నికల సంఘం జార్ఖండ్ డిజిపిగాసీనియర్ మోస్ట్ ఐపిఎస్ అధికారి అజయ్‌కుమార్‌సింగ్‌ను నియమించింది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుత డిజిపి అనురాగ్‌గుప్తాపై ఫిర్యాదులు ఎక్కువ రావడంతో తక్షణమే ఆయన్ను మార్చాలని, ముగ్గురి సీనియర్ ఐపిఎస్‌లపేర్లు పంపించాలని కోరింది. 1989 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ ముగ్గురు ఐపిఎస్‌ల ప్యానెల్‌నుంచి ఎన్నికల సంఘం ఎంపికచేసింది. రెండురోజుల క్రితమే జార్ఖండ్‌ప్రభుత్వం ఈ ముగ్గురుపేర్లను పంపించింది. గత ఎన్నికల్లో అనురాగ్ గుప్తా వ్యవహారశైలిపై అందిన ఫిర్యాదులమేరకు ఎన్నికల సంఘండిజిపిని మార్చే నిర్ణయాన్ని ప్రకటించింది. 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన గుప్తాకు గతజులై 26వ తేదీ డిజిపిగా ప్రభుత్వం నియమించింది. సింగ్ కూడా 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర డిజిపిగా నియమితులయ్యారు. ఆయనకు ముందున్న డిజిపి నీరజ్‌సిన్హా పదవీవిరమణ చేయడంతో డిజిపిగా సింగ్ నియామకం తప్పనిసరి అయింది. మాజీ డిజిపి నీరజ్ సిన్హా, జార్ఖండ్‌ప్రభుత్వంపై దాఖలయిన కోర్టుధిక్కార పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో సింగ్ నియామకం అనివార్యం అయింది.

సిన్హా సూపరాన్యుయేషన్ తర్వాత కూడా డిజిపి పోస్టుకు వస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇందుకు సంబంధించి యుపిఎస్‌సి దాఖలుచేసిన విజ్ఞప్తులను పరిశీలించాలని సూచించింది. 2021 జులై 14వ తేదీ కోర్టు ధిక్కార పిటిషన్‌పై రాష్ట్రప్రభుత్వం, ఉన్నతస్థాయి అధికారులకు నోటీసులు జారీచేసింది. యుపిఎస్‌సి కూడా నోటీసులు అందుకుంది. 2021లో సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వం, యుపిఎస్‌సిలను నిలదీసింది. రెండేళ్ల కాలపరిమితిగల పూర్తిస్థాయి డిజిపిని నియమించడానికి బదులు తాత్కాలిక డిజిపిని ఎందుకు నియమించాల్సి వచ్చిందని, కోర్టు ధిక్కారనేరం కాదా అని ధనుమాడింది. ఆ తర్వాత జులైలో గుప్తా నియామక నోటిఫికేషన్ కూడా వివాదాల్లో చిక్కుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ ఇలాంటి కీలక నిర్ణయాల్లో మిత్రుల సలహాలను కూడాతీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యలు చేసారు. ఈనెలలోనే ఎన్నికలసంఘం ప్యానెల్ పేర్లు పంపించాలని సూచించింది. కాగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో గుప్తాను స్పెషల్‌బ్రాంచ్ ఎడిజి విధులనుంచి తొలగించారు. పక్షపాత వైఖరితో ఉన్నారన్న ఫిర్యాదులు అందడమే ఇందుకు కారణం.

ఢిల్లీలో రెసిడెంట్ కమిష నర్‌గా ఆయన విధులు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకూ జార్ఖండ్‌కు రాకూడదని ఆయనపై ఆంక్షలుకూడా విధించారు. రాజ్య సభ ఎన్నికల సమయంలో కూడా 2016లో గుప్తా అదనపు డిజిపిగాఉన్నారు.

ఆసమయంలో కూడా ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అభియోగాలు ఎదురయ్యాయి. దీనితో ఎన్నికల సంఘం ఆనాడు ఒక విచారణ కమిటీని నియమించి ఛార్జిషీట్‌కూడా విడుదలచేసింది. ఆయనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

# క్రిమినల్ పరువునష్టం కేసులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు
## ప్రధాని మోడీ విద్యార్హతల కేసులో ట్రయల్ కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలపై వ్యాఖ్యలుచేసిన ఢిల్లీ మాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో కూడా చుక్కెదురయింది. ప్రధాని విద్యార్హతలపై వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్‌పై క్రిమినల్‌పరువునష్టం కేసు దాఖలయిన సంగతి తెలిసిందే. గుజరాత్ యూనివర్సిటీ ఈ కేసును దాఖలుచేసింది. మీడియా సమావేశాల్లోను, బహిరంగ సభల్లోని ప్రసంగాల్లోకూడా మోడీవిద్యార్హతలపై తరచూ కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకున్న గుజరాత్ యూనివర్సిటీ ఇవి తమ యూనివర్సిటీ ప్రతిష్ఠకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొంటూ వర్సిటీ రిజిస్ట్రార్ పియూష్ పటేల్ క్రిమినల్ డిఫేమేషన్ కేసును దాఖలు చేసారు. కేజ్రీవాల్‌పైనా, ఆప్ నేత సంజయ్ సింగ్‌పైనా ఆయన ఈకేసులు దాఖలుచేసారు. 2016లో ఈకేసు దాఖలయింది. అరవింద్ కేజ్రీవాల్ దాఖలుచేసిన పారదర్శకత డిమాండ్‌పై కేంద్ర సమాచార కమిషన్ స్పందించింది. ఢిల్లీ యూనివర్సిటీ, గుజరాత్ యూనివర్సిటీలకు వెంటనే పిఎం మోడీ డిగ్రీ వివరాలు అందచేయాలని సూచించింది. అయితే ఇందుకుప్రతిగా దాఖలయిన పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు సిఐసి ఉత్తర్వులను పెండింగ్‌లో ఉంచింది. దీనితో వివరాలు ఇవ్వడానికి వర్సిటీలు పెండింగ్‌లో ఉంచాయి. అలాగే గుజరాత్ హైకోర్టు కూడా కేజ్రీవాల్ అభ్యర్థనలను కొట్టివేసింది. దీనిపై సుప్రీంకోర్టుకు అప్పీలుచేసిన కేజ్రీవాల్ తనపై దిగువకోర్టు జారీచేసిన పరువునష్టం సమన్లను రద్దుచేయాలని కోరారు. అయితే సుప్రీం కోర్టు బెంచ్‌పై ఉన్న న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, ఎస్‌విఎన్ భట్టిలు కేజ్రీవాల్‌పిటిషన్‌ను నిర్ద్వందంగా తోసిపుచ్చారు. దిగువ కోర్టు నుంచి సుప్రీంకోర్టువరకూ సాగిన ఈ క్రిమినల్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కూడా సమన్ల రద్దును తిరస్కరించడంతో ఆయన ఇపుడు దిగువకోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది.

## భర్త దీర్ఘాయుష్షుకోసం
# కర్వా చౌత్..
### రోజంతా ఉపవాసం, ఆ తర్వాత విషమిచ్చిన భార్య!

**లక్నో, అక్టోబరు 21:** భర్త క్షేమం, దీర్ఘాయుష్షు కోసం చేసే కర్వా చౌత్ సందర్భంగా ఓ మహిళ రోజంతా ఉపవాసం చేసి పూజలు చేసింది. ఆ తర్వాత భర్తకు విషమిచ్చి చంపింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. నిందితురాలిని అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడ ధామ్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 32 యేళ్ల శైలేష్‌కుమార్, అతడి భార్య సవిత ఆదివారం కర్వా చౌత్ ఆచరించారు. ఈ సందర్భంగా భర్త దీర్ఘాయుష్షు కోసం సవిత పూజలు చేయడంతోపాటు ఉపవాసం కూడా ఉన్నది. శైలేష్ కూడా భార్య పూజల కోసం అన్ని ఏర్పాట్లు చేశాడు.

కాగా, ఆదివారం సాయంత్రం సవిత ఉపవాసాన్ని విరమించింది. కొద్ది సేపటికే భర్త శైలేష్‌తో ఆమె వాగ్వాదానికి దిగింది. ఆ తర్వాత భార్యభర్తలిద్దరూ కలిసి భోజనం చేశారు. అయితే తన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని సవిత అనుమానించింది. ఈ నేపథ్యంలో విషం కలిపిన ఆహారాన్ని అతిడికి పెట్టింది. భోజనం తర్వాత పొరుగింటికి వెళ్లి ఏదో తీసుకురమ్మని భర్తను పంపింది. అతడు బయటకు వెళ్లగానే ఆ ఇంటి నుంచి ఆమె పారిపోయింది.

మరోవైపు విషాహారం తిన్న శైలేష్ కొంతసేపటికి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ విషయం తెలిసిన సోదరుడు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. విషం కలిపిన ఆహారాన్ని భార్య పెట్టిందని శైలేష్ చెప్పగా సోదరుడు ఫోన్‌లో రికార్డ్ చేశాడు. ఆ తర్వాత చికిత్స పొందుతూ అతడు మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు శైలేష్ భార్య సవితను అరెస్టు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 23న ప్రియాంక వాయనాడ్‌లో నామినేషన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయనున్నట్లు తెలిసిందే. ఈనెల 23వ తేదీ ఆమె తన నామినేషన్ దాఖలుచేస్తారని కాంగ్రెస్ ప్రకటించింది. ఆమె తల్లి సోనియా గాంధీతోపాటు, సోదరుడు రాహుల్ గాంధీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కల్పెట్టాలోని రిటర్నింగ్ అధికారికి ఆమె బుధవారం తన నామినేషన్‌పత్రాలు అందచేస్తారు. యుడిఎఫ్ అభ్యర్థిగా వాయనాడు పార్లమెంటరీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆమె కాంగ్రెస్ తరపున పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్మన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ఎల్వోపీ రాహుల్ గాంధీలు ప్రియాంకతోపాటు వాయనాడ్‌కు వస్తారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొంటారు. కల్పెట్టా కొత్త బస్టాండ్‌నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు భారీర్యాలీకూడా జరుగుతుంది. 12 గంటలకు ప్రియాంక తన నామినేషన్‌పత్రాలను కలెక్టర్‌కు అందచేస్తారని కేరళ కాంగ్రెస్ యూనిట్ వెల్లడించింది. పార్టీకేడర్ ఇప్పటినుంచే బిల్‌బోర్డులు పెడుతునానరు. ఆమె పేర్లతో గోడలపై రాతలు పెంచారు. వాయనాడు లోక్‌సభ స్థానం మూడు జిల్లాలపరిధిలో ఉంది. వాయనాడు, కోజికోడ్, మాలాప్పురం జిల్లాలో ఈ నియోజకవర్గపరిధిలోకివస్తాయి. వాయనాడ్ స్థానానికి వచ్చే నవంబరు 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది. లెక్కింపు నవంబరు 23వ తేదీ జరుగుతుంది. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు.

# ఉక్రెయిన్ యుద్ధంలో భారత్‌కు మధ్యవర్తిత్వం చేసే సత్తా ఉంది: యుకె మాజీ పిఎం కామెరూన్



**లండన్, అక్టోబరు 21:** ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో మధ్యవర్తిత్వం చేయగలశక్తి భారత్‌కు ఉందని యుకె మాజీ ప్రధాని డేవిడ్ కామెరూన్ పేర్కొన్నారు. ప్రస్తుత సంక్షోభ తీవ్రతను ఈ చర్య తగ్గించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌డిటివి ప్రపంచ సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉక్రెయిన్ భూభాగాలను రష్యా విలీనం చేసుకోకుండా చూడాల్సి ఉంటుందన్నారు. అదే సమయంలో 2015లో మోడీతో లండన్‌లోని వెంబ్లీ స్టేడియంలో జరిగిన ఓ ఘటనను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మా దేశంలో ప్రధానమంత్రి లేదా పార్టీ నాయకుడు 4,000 మందితో మాట్లాడితే చాలా అ దృష్టంగా భావిస్తాం. కానీ, ఓ ప్రత్యేక సందర్భంలో వెంబ్లీ స్టేడియంలో ప్రధాని ఏకంగా 85,000 మందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సదస్సులో నేను మాట్లాడుతూ.. యుకెకు తొలి మహిళా ప్రధానిని అందించిన కన్జర్వేటివ్ పార్టీనే.. దేశానికి బ్రిటిష్-ఇండియన్ ప్రధానిని కూడా ఇస్తుందని చెప్పాను. నాడు అక్కడే వెనుక వరుసలో కూర్చొన్న కుర్రాడు రిషి సునాక్ ప్రధాని అవుతారని నాకు తెలియదు' అని అన్నారు. యుద్ధంపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ శుక్రవారం స్పందించారు. ఈ సంక్షోభవం ఎప్పుడు ముగుస్తుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అదే సమయంలో రష్యా యుద్ధంలో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ త్వరలో మాస్కోలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బ్రిక్స్ పశ్చిమ దేశాలకు వ్యతిరేక గ్రూప్ కాదని.. పశ్చిమ దేశాలు లేని గ్రూప్ అని మోడీ చేసిన వ్యాఖ్యలను పుతిన్ సమర్థించారు. రష్యా అధ్యక్షతన కజక్ వేదికగా ఈ నెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరపనున్నారు. ఈ సందర్భంగా సభ్య దేశాల అధినేతలతో భారత ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. యేడాది వ్యవధిలో మోడీ రష్యాలో పర్యటించడం ఇది రెండోసారి.

# 109 మందితో ఇండోనేసియా అధ్యక్షుడి జుంబో కేబినెట్

**జకార్తా, అక్టోబరు 21:** ఇండోనేసియా కొత్తఅధ్యక్షుడుగా ప్రమాణంచేసిన ప్రబోవో సుబియాంతో అతిపెద్ద కేబినెట్‌ను ఏర్పాటుచేసిసంచలనం సృష్టించారు. ప్రపంచదేశాల్లోనే అత్యంత పెద్దదయిన కేబినెట్‌ను కొత్త అధ్యక్షుడు ఏర్పాటు చేసారు. 1966 తర్వాత ఇదే పెద్ద కేబినెట్ అని ఆదేశ నిపుణులు చెపుతున్నారు. మొత్తం 109 మంది సభ్యులతో ఆయన శక్తివంతమైన కేబినెట్‌ను ఏర్పాటుచేసారు. కేబినెట్ మంత్రులు, ఉపమంత్రుల, జాతీయ ఏజెన్సీల అధిపతులను ప్రకటించారు. ఇండోనేసియా జాతీయ పతాకం రంగుల తరహాలోనే రెడ్ అండ్ వైట్ కేబినెట్ అన్నట్లుగా ఆయన కేబినెట్ ఏర్పాటుచేసారు. సుబియాంతో ఆగ్నేయాసియాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న ఇండోనేసియాకు ఎనిమిదవ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఆయనకు ముందు అధ్యక్షుడుగా ఉన్న జోకో విడోడో కూడా 34 మంది మంత్రులు, ప్రభుత్వ ఏజెన్సీల అధిపతులను నియమించారు. ఇండోనేసియా మొట్టమొదటి అధ్యక్షుడు సుకార్నో 1966 ప్రాంతంలో మొట్టమొదటిసారిగా 132 మంది మంత్రులతో కేబినెట్ ఏర్పాటుచేసారు. 1965 తిరుగుబాటు అణిచివేత తర్వాత ఉద్రిక్త వాతావరణంలో ఆయన అప్పుడు కేబినెట్ ఏర్పాటు చేసారు. ఆ తర్వాత ఆ ద్వికోరా కేబినెట్ రెండు నెలల తర్వాతనే డిస్మిస్‌అయింది. సుబియాంతో ఇపుడు పటిష్టమైన యంత్రాంగం అవసరమని కోరుకుంటున్నారు. తనకేబినెట్ అత్యంత మందంగా ఉందని చెపుతున్నా తనకు పటిష్టమైన ప్రభుత్వమే లక్ష్యమని చెపుతున్నారు.



వాడపల్లి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు

## వైభవంగా వాడపల్లి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: ఎమ్మెల్యే సత్యానందరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఏడు శనివారాల దేవుడిగా భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో సత్యానందరావు దంపతులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసు_్తన్నట్లు తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశామని సత్యానందరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), కాయల జగన్నాథం, ఏపుగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న 20వేలమంది భక్తులు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకా లతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. సోమవారం 20వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు దేవస్థానం ప్రకటించింది. కాగా సుమారు 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ఇఓ ఎస్ ఎస్చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు చేపట్టిన తరువాత సాంకేతిక పరిజ్ఞానంకు ప్రాధాన్యత సంతరించుకకుంది. అన్నిటిక్కెట్లును ఆన్‌లైన్ చేసారు. కంప్యూటరైజ్ చేయటంతో శివయ్య ఆదాయాలు సరాసరి ఖజానాకు జమ అవుతుంది.



దుర్గమ్మ హుండీల లెక్కింపు దృశ్యాలు

## దుర్గమ్మ మూడురోజుల ఆదాయం రూ.9కోట్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో శ్రీ అమ్మవారికి భక్తులకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.3,05,96,971ల నగదు, 321 గ్రాముల బంగారం, 9కెజిల 882 గ్రాముల వెండి లతో పాటు విదేశీ కరెన్సి 168 యుఎస్‌ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియాడాలర్లు, 41.5 కువైట్ దీనార్లు, 27 క్వతార్ రియాల్స్, 5 యుఎఇ దిర్హామ్స్, 10 మలేషియన్ రింగెట్లు, 100 సౌదీ రియాల్స్ లభించాయన్నారు. మూడోరోజు సోమ వారం జరిగిన లెక్కింపులతో కలిపి మూడు రోజుల లెక్కింపుల్లో రు.9,26,97,047ల నగదు, 733 గ్రాముల బంగారం, 25కెజిల 705 గ్రాముల వెండి, విదేశీ కరెన్సి 523 యుఎస్‌ఏ డాలర్లు, 5 యూరోస్, ఒమన్ రియాల్స్ 1.5 మరియు 900 బైసా, 20 ఫిజి డాలర్లు, 116 సౌదీ రియాల్స్, 25 యుఎఇ దిర్హామ్స్, 12 మలేషియన్ రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 46.5 కువైట్ దీనార్లు, 215 ఆస్ట్రే లియా డాలర్లు, 6 సింగపూర్ డాలర్లు, 27 క్వతార్ రియాల్స్ లభించాయని ఇఓ తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, ఏఇఓలు, ఆలయ అధికారులు, దేవదాయ శాఖ అధికారుల, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, పోలీసులు, సేవాదారులు పాల్గొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి సోమవారం విజయవాడకుచెందిన కొల్లూరి విజయలక్ష్మి దంపతులు రు.1,11,111లు చెక్కును ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ రత్నరాజులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**అలరించిన కర్ణాటక సంగీతం:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం కళావేదికపై ఆలిండియా రేడియో ఆర్టిస్ట్ నెమలికంటి జ్యోతి, భమిడిపాటి సూర్యకాంతి, ముద్రాడ వనజశ్రీలు సరసిజనాభ సోదరి, శంభోమహాదేవ, గిరిరాజ సుతా తనయ, మాయా స్వరూపిణి అంటూ అలపించిన కర్నాటక సంగీతం భక్తులను అలరించింది.




నిత్యాన్నదాన పథకానికి విరాళమిస్తున్న దాతలు

# టిడిపి సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి ప్రథమ స్థానంలో ఉండాలి

### చంద్రన్న బీమాను సద్వినియోగం చేయండి: ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి




సోమవారం బూత్ స్థాయి కార్యకర్తలో సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 21 ప్రభాతవార్త:** తెలుగుదేశం సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తిని మొదటి స్థానంలో నిలపాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నియోజకవర్గంలోని తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బూత్ కన్వీనర్స్,ద్వితీయ శ్రేణి నాయకుల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు మన పార్టీపై మన నాయకుడు చంద్రబాబునాయుడుపై నమ్మకంతో నభూతో అన్నట్లు మెజారిటితో మనకు అధికారం అప్పగించారు. దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుధీర్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో నాయకులు జవాబుదారితనంతో సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు.ఈ నెల 26 నుంచి సభ్యత్వ నమోదును చేపట్టాలని పార్టీ ఆదేశించిందన్నారు.ఈ మేరకు గ్రామాల్లోనూ, పట్టణంలో సభ్యత్వ నమోదును చేపట్టాలని పిలుపు నిచ్చారు.పార్టీ సభ్యత్వం ఉంటే అందించే సదుపాయాలను,అర్థిక సహాయాలను వివరించాలని ఎంఎల్‌ఏ సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీకి పెట్టని కోట గోడల వలే కార్యకర్తలు ఉన్నారన్నారు. తమ కుటుంబాన్ని ఆదరిస్తున్నారంటే వారి నమ్మకం అన్నారు. రూ.100కడితే సభ్యత్వం వస్తుందని వారికి రూ.5లక్షల బీమాతో పాటు మృతిచెందిన కుటుంబాలకు ఆర్థికసాయంగా మరో రూ.10వేలు అదనంగా ఇస్తామని భరోసా కల్పించారు.

**వైకాపా బాధితులకు అండగా ఉంటాం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐదేళ్ళ వైకాపా పాలనలో అరాచకాలు పెచ్చుపెరిగాయన్నారు. ఎక్కడ భూమి కనబడితే అప్పటి శాసనసభ్యుడు ఆయన అనుచరులు పాగా వేసి ఆక్రమించుకున్నారని అంతేకాక తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను భయభ్రాంతుల్ని చేయటానికి అక్రమంగా పోలీసు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారన్నారు.అలా అక్రమకేసులను బనాయిం చటం లో కొందరు పోలీసులు అత్యూత్సాహం చూపారని సుధీర్‌రెడ్డి తెలుపుతూ అలాంటి వారు సమాచారం ఇవ్వాలని వారికి పార్టీఅండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**చంద్రన్న బీమా గురించి వివరించండి:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి సంబంధించిన లాభాలను ముఖ్యంగా 'చంద్రన్న' బీమా పథకాన్ని గురించి వివరించాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఎవరైనా వంద రూపాయల సభ్యత్వం తీసుకుంటారో అలాంటి వారికి రూ.5లక్షల వరకు బీమా సదుపాయం ఉంటుందన్నారు.అలాగే సభ్యత్వం ఉన్న వారి ఇంటిలో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అలాంటి కార్యకర్తల గురించి పార్టీ దృష్టికి నియోజకవర్గంలో తన దృష్టికి తెస్తే వెంటనే దహన,ఖనన కార్యక్రమాలకు ఐదుగంటల లోపల రూ.10వేలు అందుతుందని వివరించారు.

ఈ సమావేశంలో ఆయనతో పాటు మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినే చెంచయ్యనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి, పేట బాలాజి,కామేష్‌యాదవ్, షాకిర్ అలి, ఉమేష్‌రావు, బుజ్జిజ, తహశీల్దార్ మధుసూధనరావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, కోఆప్షన్ సభ్యులు ప్రేమ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ పాలసరఫరా ఛైర్మన్ రావిళ్ళముని రాజనాయుడు, మాజీ సర్పంచ్ మునిరత్నం, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ గుడ్లూరు మోహన్‌కిషోర్‌నాయుడు, సిఐ తిమ్మయ్య, ఎస్ఐ ఈశ్వరయ్య, బాలాజీరెడ్డి, శ్రీనివాసులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణలో పటిష్టమైన విద్యావిధానం కోసమే విద్యా కమిషన్ : ప్రొ. పిఎల్ విశ్వేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** విద్యా రంగంలో తనకున్న 40 సంవత్సరాల అనుభవాన్ని ఉపయోగించి ఉన్నత విద్యలో సంస్కరణలు తీసు కొస్తానని విద్యాకమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొ.పీఎల్ విశ్వేశ్వ రరావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొ.పీఎల్వీని సోమవారం టీజేఎస్ కార్యాలయంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జన సమితి ఏర్పాటైనప్పటి నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించిందనీ, ఇందులో భాగంగానే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎఎన్‌యు భారీ విరాళం

### ఉద్యోగుల వితరణ అభినందనీయం సీఎం చంద్రబాబు

### అంతర్జాతీయ స్థాయిలో వర్సిటీని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచన



సిఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న వర్సిటీ ఉద్యోగులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 21,ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉద్యోగులు భారీ విరాళాన్ని అందజేశారు.రూ.18,22,106లను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలసి అందజేశారు.పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లతోపాటు వర్సిటీ అధికారులు ఉన్నారు. విజయవాడలో సంభవించిన వరదల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలు అభినందనీయమని విసి పేర్కొన్నారు.ఉద్యోగులు అందించిన భూరి విరాణం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తంచేసి ఉద్యోగులను అభినందించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తనవంతు సహాకారం అందిస్తుందన్నారు.ఈ సంద ర్భంలో అధికారులు ఆచార్య వి.రవికుమార్, ఆచార్య ఎం.సుబ్బారావు,ఆచార్య జి.రత్నాకర్,డాక్టర్ జి.అనిత,డాక్టర్ ఎవివిఎస్ స్వామి,డాక్టర్ గోపి కృష్ణ,మాజీ ఓఎస్‌డి ఆచార్య జడ్ విష్ణువర్ధన్,వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు,ఎసీ ్ర యూనియన్ అధ్యక్షులు కె.కోటే శ్వరరావు,వై. రాధాకృష్ణ తదితరులు

# మహిళ హత్య కేసులో రుద్రేష్‌కు మూడేళ్ల శిక్ష



రాచమల్లు హరినాథ్‌రెడ్డి, శిక్ష పడిన హరిజన రుద్రేష్

**అనంతపురం, అక్టోబరు 21 ప్రభాతవార్త బ్యూరో:** ఓ మహిళ దారుణహత్య కేసులో మూడేళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. అనంతపురం జిల్లా, కంబదూరు మండలం, కదిరి దేవరపల్లి గ్రామానికి చెందిన హరిజన రుద్రేష్ సన్/ఆఫ్ లక్ష్మినారాయణ విజయలక్ష్మి హత్య కేసులో ఐపిసి సెక్షన్ 302 కింద యావజ్జీవ కఠిన కారాగారా శిక్ష విధిస్తూ 25వేలు ఫైన్ విధించారు. సెక్షన్ 404 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, అయితే ఈ శిక్షలు ఏక కాలంలో అవులావుతాయని తీర్పులో పేర్కొంటూ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే, హరిజన రుద్రేష్ ఎం.ఎ(ఇంగ్లీష్) చదివాడు. అతని భార్య పార్వతి కూడా బిఇడి చదివింది. ఇద్దరు కళ్యాణదుర్గంలో ట్యూషన్స్ చెప్పుకుంటూ వచ్చే ఆదాయంతో జీవనం చేస్తున్నారు. ఒక రోజు రుద్రేష్ ఫోన్‌కు రాంగ్‌కాల్ వచ్చింది. ఆ ఫోన్ చేసింది విజయలక్ష్మి, ఆమెకూ వివాహమైంది. భర్త ఓ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆమె కూడా టిటిసి చదువుతోంది. వారికి ఒకటిన్నర సంవత్సరాల బాలుడు ఉన్నాడు. ఆ బంధాలన్నీ మరచి, హరిజన రుద్రేష్‌తో రాంగ్‌కాల్ ద్వారా పరిచయమై ఒకరికొకరు మాటామాటా కలిపి, అక్రమ సంబంధం వరకు దారి తీసింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఆ తర్వాత విజయలక్ష్మి నేను భర్తను వదిలి వస్తా, నీవు నీ భార్యను వదిలిరా.. మనమిద్దం పెళ్లి చేసుకుందాం అంటూ డిమాండ్ చేయడం జరిగింది. అశ్లీల ఫోటోలను, సందేశాలను అర్ధరాత్రి సమయాల్లో కూడా పంపుతుండడం వలన, వాటిని రుద్రేష్ భార్య చూడడం వలన వారి కుటుంబంలో తరచూ గొడవలు జరగడం, చివరకు రుద్రేష్‌తో అతని భార్య విడిపోయే పరిస్థితి వచ్చింది. మరోవైపు విజయలక్ష్మి నీవు నీ భార్యని వదిలి రాకపోతే నీవు పంపిన వాట్సాప్ మెసేజ్‌లు, ఫోటోలు పోలీసులకు ఇచ్చి నీ పైన కేసు పెడతాను అని బెదిరించేది. అందువల్ల రుద్రేష్ మానసిక సంఘర్షణకు లోనై ఎలాగైనా విజయలక్ష్మిని తుదముట్టించాలని నిర్ణయించుకొన్నాడు. అంతలో సెప్టెంబర్ 4వ తేది 2018 సంవత్సరం విజయలక్ష్మి, రుద్రేష్‌కు ఫోన్ చేసి, 5-9-2018 తేదీ ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా నేను ఇంటి నుంచి బయటకు వస్తున్నానని, రుద్రేష్‌ను కూడా అనంతపురంకు రమ్మని చెప్పింది. రుద్రేష్ కూడా ఇదే అదునుగా భావించి ఆమె చెప్పినట్లుగా ఐదో తేది ఉదయం 10 గంటలకు అనంతపురం చేరుకొని, ఆ తర్వాత ఇద్దరూ కలిసి అనంతపురం నుంచి రుద్రేష్ స్కూటీలో బయల్దేరి, ఉదిరిపి కొండ-శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట వద్దకు చేరుకు న్నాడు. అక్కడ ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకొని, విజయలక్ష్మిని చంపాలని పథకం వేసుకున్న రుద్రేష్ అక్కడ ఆమె గొంతుకు ఆమె చున్నీతోనే గట్టిగా బిగించి, ఊపిరాడకుండా చేసి, ఆ తర్వాత అక్కడే ఉన్న ఒక బండరాయి తలపై వేసి అతి కిరాతకంగా హత్య చేశాడు. ఆ తర్వాత ఆమె ఒంటిపై ఉన్న నగలను తీసుకొని పోయి, అదే రోజు కళ్యాణదుర్గం ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టుపెట్టి, లక్ష రూపాయలు లోన్ తీసుకొని, అదే రోజు తన భార్య పార్వతికి బంగారు షాపులో నల్లపూసల దండకు 30వేలు అడ్వాన్స్ కట్టి ఆర్డర్ ఇచ్చాడు. మరుసటి రోజు ఎల్ఈడి టివి కొనుకున్నాడు. విజయలక్ష్మి భర్త, తన భార్య స్కూల్‌లో ఫంక్షన్ ఉందని చెపి ్ర పోయి, తిరిగి రాలేదని అదే రోజు అనంతపురం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే విజయలక్ష్మి మృతదేహం రెండు రోజుల తర్వాత ఉదిరిపి కొండ శివరాంపేట గ్రామాల మధ్యలో ఒక గుట్ట దగ్గర బయటపడింది. ఆ తర్వాత తీగలాగితే డొంక కదిలింది అన్న చందంగా, విజయలక్ష్మి సెల్ ఫోన్, సిసికెమెరాల ఆధా రంగా నింధితుడు హరిజన రుద్రేష్‌ను గుర్తించి అతనిపై కూడేరు పోలీసులు సిఆర్ నెంబర్ 93/2018గా ఐపిసి సెక్షన్ 302, 404 కింద కేసు నమోదు చేసి, అప్పటి సిఐ పి.ప్రసాద్‌రావు దర్యాప్తు చేసి చార్జి షీటు దాఖలు చేశారు. అది ఎస్‌సి 153/202గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో నమోదైంది. ప్రాసిక్యూషన్ తరపున 15 మంది సాక్షులను విచారించగా హరిజన రుద్రేష్ నేరం రుజువు కావడంతో అతనికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లాప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచనల తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్షాలు సేకరించి ముద్దాయిలకు శిక్ష పడేలా అప్పటి సిఐ పి.ప్రసాద్‌రావు కృషి చేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లిరెడ్డి, కానిస్టేబుల్ బి.రామ్మోహన్, ఎ.రాముడు, లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను కోర్టుకు హాజరు పెట్టడంలో గట్టిగా కృషి చేశారు.

**రాచమల్లు హరినాథ్‌రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంతపురం జిల్లా కోర్టు :** పిల్లి పాలు తాగుతూ కళ్లు మూసుకుని నన్నెవరూ చూడలేదు అనుకుంటుంది అలాగే మనషి పాపాలు చేస్తూ నన్నెవరూ చూడలేదు అనుకుంటాడు. కానీ ఆధునిక యుగంలో, సాంకేతిక పరిజ్ఞనం పెరగడం వలన ఎవరు ఎలాంటి నేరాలు చేసినా చట్టం ముందు తప్పించుకోలేరు, అనేందుకు ఈ కేసు ఓ చక్కటి ఉదాహరణ, కావున నేరం చేయాలనే ఆలోచన మనిషిలో రానం తవరకూ, అతనూ బాగుపడతాడు,అతని కుటుంబం బాగు పడుతుంది. సమాజం కూడా బాగుంటుంది.



ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు మొమెంటో బహూకరిస్తున్న వైద్యులు


## ఎస్పీ విక్రాంత్ పాటిల్ సహకారం ప్రసంశనీయం

### అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఇటీవల బ్రెయిన్ డెడ్ అయి చనిపోయిన ముగ్గురు అవయవాలు బాధిత రోగులకు అమర్చుటకు గ్రీన్ ఛానల్ ద్వారా విశాఖపట్నం హాస్పిటల్స్‌కు చేర్చేందుకు సహకరించిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి క్రాంత్ పాటిల్‌ను అపోలో హాస్పిటల్స్ కాకినాడ సిఈఓ ఐవి రమణ, డిజిఎంజివిఆర్ మూర్తి, కాకినాడ హాస్పిటల్స్ ప్రముఖ అబ్డొమినల్ ఆర్గాన్ ట్రాన్స్మాంట్ సర్జన్ డాక్టర్ జివి రావు, కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ సిహెచ్ అనీల్ కుమార్, ట్రాన్స్ప్లాంట్ మత్తు డాక్టర్ ప్రగాడ నాగేశ్వరరావు, యూరోలాజిస్ట్ డాక్టర్ సిహెచ్ కరుణాకర్‌రెడ్డి అందరూ కలిసి పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో మొమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కిడ్నీలు, లివర్ గ్రీన్ ఛానల్ ద్వారా పోలీస్ ఎస్కార్ట్ వాహనం ఇవ్వడం ద్వారా రెండు గంటలలో ఈ అవయవాలు విశాఖపట్నం చేర్చడం జరిగిందని, మూడుసార్లు జరిగిన ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అమిర్చిన పేషెంట్స్ అందరూ బాగా కోలుకున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని అపోలో సిఈఓ తెలిపారు. ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు తొందరగా చేరడం వలన విశాఖపట్నంలో కిడ్నీ అమ ర్చుకొన్న వారు చాలా తొందరగా కోలుకున్నా రన్నారు. ఈ అవయవదానం చేసిన వారి కళ్ళు (కార్నియా) కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు ఇవ్వడం జరిగిందన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ అపోలో హాస్పిటల్స్ కాకినాడ ట్రాన్స్ప్లాంట్ డాక్టర్స్ బృందాన్ని ఇదే సందర్భంలోనూ అభినందించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ అపోలో హాస్పిటల్స్ డాక్టర్లును యాజమాన్యాన్ని కోరారు. అందుకు అపోలో యాజమాన్యం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిం చేందుకు తేదీతెలపాలని కోరారు. త్వరలో ఆరోగ్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని ఎస్‌పి ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కోటేశ్వరరావు తెలిపారు. ఈ అభినందన సభలో అపోలో హాస్పిటల్స్ డిజిఎం జివిఆర్ మూర్తి, యూనిట్ సిఈఓ ఐవి రమణ పాల్గొన్నారు.

# జొన్నాడ ఫ్లైఓవర్‌ను త్వరగా పూర్తి చేయాలి

### జాతీయ రహదారిపై ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సత్యానందరావు



ఫ్లైఓవర్ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావు, టోల్‌గేట్ రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 21, ప్రభాతవార్త:** కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం జొన్నాడ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లైఓవర్ పనులపై జాతీయ రహదారి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్‌రాజు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ నిర్మాణానికి ఇరువైపులా రోడ్డు గోతులమయం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం జాప్యానికి కారణాలు తెలుసుకున్న ఆయన గుత్తేదారు సంస్థ పట్ల అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే యాజమాన్యంతో నేరుగా మాట్లాడతానని ఇచ్చిన సమయానికి వచ్చే మార్చి నాటికి పనులు మాత్రం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హైవే అధికారులతో కలిసి రావులపాలెం మీదుగా టోల్‌గేట్ వరకు రహదారిని పరిశీలించారు. రావుల పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా చేపట్టిన సర్వీస్ రోడ్డుకు ఆటంకాలు లేకుండా చూస్తామని, ఆ రోడ్డును పూర్తి చేయాలని సూచించారు. రావులపాలెం బస్‌స్టేషన్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే అరటి మార్కెట్ చిన్నపాటి వర్షానికి మునుగుతుందని సమస్యను పరిష్కరించేం దుకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు. కక్షసాధించే విధంగా కొంతమంది వ్యాపారుల దుకాణాల వద్ద బోర్డులను తొలగించడం తగదని హెచ్చరించారు. తరచూ వివాదాలకు నెలవుగా మారిన టోల్‌గేట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతీ టోల్‌గేట్ వద్ద ప్రోటోకాల్ వాహనాలకు ప్రత్యేక మార్గం ఉన్నట్టే ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించారు.

**హైవే సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం:** రావులపాలెం అరటి మార్కెట్ వద్ద చిరు వ్యాపారులను ఇబ్బందులు పెడుతున్నారని తమ గోడును విన్నవించుకుంటున్న బాధితులపై హైవే సిబ్బంది దురుసుగా మాట్లాడటంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ప్రజాసేవకులని వారి సమస్యను పరిష్కరించాలే తప్ప వారిపై దురుసుగా ప్రవర్తించడంతగదని హైవే సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామయ్య, అయినవిల్లి సత్తిబాబుగౌడ్, కాస సాగర్, మైగపుల గురవయ్య నాయుడు,గొడవర్తిబాబీ, తాడి శ్రీనివాస్‌రెడ్డి,నల్లబాబు,చింతలపూడిశ్రీనుపాల్గొన్నారు.



## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**హన్మకొండ బ్యూరో జిల్లా, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండం లోనే రెండో అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయక మన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గరిష్ట ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఏనుమాముల మార్కెట్‌కు వచ్చిన పత్తినంతా కొనుగోలు చేస్తామన్నారు. పత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్లో నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు.



## కేశవరావు జాదవ్ స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** నిఖార్సయిన తెలంగాణ ఉద్యమ కారుడు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ స్మారక చిన్హాహాలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ సిఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఫ్రంట్ ప్రతినిధులు కపిలవాయి దిలీప్‌కుమార్, విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మణ్, పాశం యాదగిరి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కోటి మహిళా యూనివర్సిటీకి సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మపేరు పెట్టడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే నిఖార్సయిన తెలంగాణ ఉద్యమకారుడిగా, మిస్టర్ తెలంగాణగా ప్రజల మన్ననలు పొందిన కేశవరావు జాదవ్‌ను గత ప్రభుత్వాలు విస్మరిం చాయని నేటి ప్రజాప్రభుత్వమైన ఆయన సేవలను గుర్తించాలన్నారు. ఆయన ఎక్కువకాలం ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలకు పేరు పెట్టాలని, ఆయన జన్మించి హుస్సేని అలం, ఉస్మానియా, 10 పాత జిల్లా కేంద్రాల్లో విగ్రహాలు నెలకొల్పాల న్నారు. అలాగే జాదవ్ జీవితాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చి పాఠ్యాంశంగా విద్యార్థులకు బోధించాలని ఆ దిశగా సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిధులు చంద్రశేఖర్, రాజు, భార్గవ్, ఉదయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌కు ఏడుగురు సభ్యుల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమీషన్‌లో ఏడుగురు సభ్యులను నియామకం చేస్తూ అగ్రికల్చర్ కోఆరేషన్ డిపార్టుమెంట్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. వ్యవసాయ కమీషన్‌లో ఆరుగురు సభ్యులను ఏడుగురుకు పెంచుతూ సవరణ చేశారు. దీనికి అనుగుణంగా సభ్యులగా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, అడ్వకేట్ లడ్డు సునీల్ అలియాస్ ఎం సునీల్‌కుమార్, ఖమ్మంకు చెందిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన గడుగు గంగాధర్, నాగర్‌కర్నూల్‌కు చెందిన కెవినర్సింహారెడ్డి, సూర్యాపేటకు చెందిన చేతి వెంకన్నయాదవ్, మారికంటి భవానిని సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్‌గా సీనియర్‌నాయకడుఏ కోదండరెడ్డి నియమిస్తూ గతంలో ఉత్తర్వులు జారీచేయగా ఆయన బిఆర్‌కె భవన్‌లో ఆఫీసులో బాధ్యతలు తీసుకున్నారు.

## ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య



అనూష (ఫైల్)

**హైదరాబాద్ (కొంపల్లి), అక్టోబరు 21, ప్రభాతవార్త:** బాచుపల్లి నారాయణ కాలేజ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష అనే విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దసరా సెలవులకు వెళ్లిన అనూషను సోమవారం తల్లిదండ్రులు మధ్యాహ్నామే హాస్టల్‌లో వదిలి తిరుగుప్రయాణం అయ్యారు. తల్లిదండ్రులు సిటీ దాటేలోపే అనూష స్పృహ కోల్పోయిందని తల్లిదండ్రులకు కాలేజీ యాజమాన్యం సమాచారం ఇచ్చింది. కాలేజీకి వెళ్లేసరికి అనూష ఉరి వేసుకొని చనిపోయిందని యాజమాన్యం తెలిపింది. తల్లి దండ్రులు వచ్చేసరికి కాలేజీ సిబ్బంది, బాచుపల్లి పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## పంటల బీమాలో సాంకేతిక పరిజ్ఞానం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పంటల బీమా పథకంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. మధ్యప్రదేశ్‌లో అమలు చేస్తున్నట్లుగా రాష్ట్రంలో ఆ మాదిరి పంటల బీమాను వర్తింప చేయనున్నారు. దీని ద్వారా పంట నష్టాన్ని అత్యంత సక్రమంగా అంచనా వేయచ్చని వ్యవసాయ శాఖ అంటోంది. ఒక వైపు మాన్యువల్‌గాను, అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం ద్వారాను పంటల నష్టాన్ని అంచన వేసేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపడుతోంది. అదేవిధంగా ప్రధానంగా ప్రీమియం సొమ్ము కంటే పంటలకు జరిగిన నష్ట పరిహారం ఎక్కువైన పరిస్థితుల్లో సదరు బీమా కంపెనీకి నష్టం రాకుండా ప్రభుత్వమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించే ఆలోచన చేస్తోంది. ప్రీమియం కన్నా పంటలకు జరిగిన పరిహారం ఎక్కువగా ఉంటే కంపెనీలు నష్టపోకుండా అవి లబ్ది పొందేలా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే కంపెనీలకు చెల్లించే విధంగా మార్పులు చేస్తోంది.

# ఉద్యోగావకాశాల కల్పనపై ప్రభుత్వ సంకల్పానికి న్యాయస్థానాల మద్దతు

## జిఓ 29తో బిసిలకు ఎలాంటి అనర్థం ఉండదు:

పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్

**నిజామాబాద్(హైదరాబాద్) అక్టోబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణ యువతకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వాలనే ప్రభుత్వ చిత్తశుద్ధికి సుప్రీంకోర్టు,హైకోర్టులు సమర్థించాయని టిపిసిసి అధ్యక్షుడ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్ పర్యటనకు సోమవారం వెళ్లిన టిపిసిసి చీఫ్.. సుప్రీంకోర్టు తీర్పుపై స్పందిస్తూ జివో 29 వల్ల రిజర్వేషన్‌కు ఏలాంటి అనర్థం జరుగదని నేను బిసి బిడ్డగా విద్యార్థులకు భరోసా ఇస్తానని ఆయన చెప్పారు.పరీక్షలు రాసే నిరుద్యోగలకు శుభాకాంక్షలు తెలిపారు. 13 సంవత్సరాల తరువాత ఈ అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. మధ్యంతర ఉత్తర్వలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించడం హార్షణీయం అని అన్నారు. బిజెపి బిఆర్‌ఎస్ వారి స్వార్థం కోసం గ్రూప్ 1 విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు. నిజామాబాద్ జిల్లాకు మరో మెడికల్ కాలేజి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్‌గా నియమి తులైన వేణు బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల పార్టీగా కాంగ్రెస్ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి రాజకీయ లబ్ధి కోసం యువతను రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. నాణ్యమైన వైద్యవిద్యను అందించి జిల్లా నుంచి ఎంతోమంది డాక్టర్లను తయారించనున్నామని ఆయన వివరించారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలలో రాణిస్తున్న నిజామాబాద్ యువతకు అధునాతమైన క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామనితెలిపారు.




## పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవ వేళ హోంగార్డుల సేవలను మరచిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఘనంగా జరిగింది. నగరంలో ని గోషామహల్‌లో శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనగా ఇతర ప్రాంతాలలో మంత్రులు, పోలీసు అధికారులు పాల్గొని విజయవంతం చేశారు. పోలీసు అమరవీరు సంస్మరణ రోజున పోలీసుల త్యాగాలను అందరు కొనియాడినా వారితో పాటు నిత్యం ఎండనక, వాననక వుండే హోంగార్డుల గురించి మరచిపోవడం హోంగార్డులను ఆవేదనకు గురిచేసింది. ఆఖరుకు గోషామహల్‌లో జరిగిన సభలో విధి నిర్వహణలో మరణించిన పోలీసులకు స ర్కారు అందించే నష్ట పరిహారం క్యాటగిరీల వారిగా పెంచుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.
ఇదే సమయంలో శాశ్వతంగా అంగ వైకల్యం వున్న వారు, తీవ్రంగా గాయపడ్డ వారికి కూడా ఆర్థిక సహాయాన్ని పెంచారు. అయితే విధి నిర్వహణలో హోంగార్డులు మరణిస్తే వారికి అందిస్తున్న నష్ట పరిహారంలో మాత్రం ఎలాంటి పెం పుదల లేక పోవడం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న హోంగార్డులను కలచి వేసింది. ప్రస్తుతం హోంగార్డులు విధి నిర్వహణ లో మరణిస్తే బీమా పాలసీ కింద లభించే ఐదు లక్షల రూపాయలతో పాటు మరో 15 వేల రూపాయలు వారి కుటుంబీకులకు అందుతున్నాయి, కొందరు హోంగార్డు లు బ్యాంకులతో బీమా పాలసీలు వేరుగా ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సర్కారు హామీగా వుంది. ఈ పాలసీలో వున్న వారికి 20 నుంచి 30 లక్షల రూపాయల వరకు అందుతుంది. అయితే తాజాగా పోలీసుల విషయంలో విధి నిర్వహణలో మరణిస్తే ప్రకటించిన నష్ట పరిహారం తరహాలో తమకు కూడా ఎంతో కొంత పెంచి వుంటే బాగుండేదని హోంగార్డులు అంటున్నారు. ఈ విషయంలో సర్కారు తమ పట్ల ఔదార్యం చూపాలని వారు వేడుకుంటున్నారు. సర్కారు కొత్తగా స్థాపించనున్న యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో తమ పిల్లలకు రిజర్వేషన్ ఇచ్చినట్లు విధి నిర్వహణలో మరణించిన వారికి కొంత నష్ట పరిహారం పెంచాలని వారు కోరుతున్నారు.

## ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు ఉపకులపతిగా రాజిరెడ్డి

**ములుగు, అక్టోబరు 21, ప్రభాతవార్త:** శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు)కు నూతన ఉపకులపతిగా నియమితులైన డాక్టర్ డి. రాజిరెడ్డి సోమవారం వైస్ చాన్సలర్ ఛాంబర్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఉపకులపతి డాక్టర్ బి. నీరజాప్రభాకర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఎం.రాజశేఖర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డి.విజయ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివాసన్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి.లక్ష్మీనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు, అధికారులు, విశ్వవిద్యాలయ నాన్‌టీచింగ్ సిబ్బంది నూతన ఉపకులపతి రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.రాజిరెడ్డి

## డిజిటలైజేషన్ విద్య లక్ష్యంగా 'మౌరిటెక్'

విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి: మంత్రి డా. సీతక్క



**వెంకటాపూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. మౌరిటెక్ ఐటి సంస్థకు సిఎస్‌ఆర్ నిధులతో 10 కంప్యూటర్లను కొనుగోలు చేసి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మౌరిటెక్ ఐటి సంస్థ ముందుకు పోతుందని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యను పెంపొందించేందుకు కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకు వచ్చి సమాజ సేవ చేస్తుందని ఆమె అన్నారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న మౌరిటెక్ ఐటి సంస్థ మంత్రి సీతక్క అభినం దించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. సమాజ హితం కోసం పాటుపడే వారికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, మండల విద్యా శాఖాధికారి టి. ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు పెండింగ్ డిఎలు ఇవ్వండి

ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** ఎన్నో యేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను చెల్లించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం నాంపల్లిలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉద్యోగుల జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ 26న జరిగే కేబినెట్ భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు. జీవో నం.317తో రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులందరికీ సత్వరమే న్యాయం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా నూతన హెల్త్ స్కీంను అమలు చేయాలనీ, ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ, గతంలో ఉద్యోగులు పడ్డ ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని ఈ సందర్భంగా సమావేశంలో ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు విజ్ఞప్తి చేశారు.

## జిఓ 29ని తక్షణమే రద్దు చేయాలి

ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో బిసిలకు తీరని అన్యాయం

గవర్నర్‌కు బిసి సంక్షేమ సంఘం, బిసి మేధావుల ఫోరం, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జీవో నంబర్ 29ని తక్షణమే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ మేధావుల ఫోరమ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర గవర్నర్‌కి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా బీసీలకి తీరని అన్యాయం జరుగుతుందని, గ్రూప్-1 నోటిఫికేషన్‌లో జీవో నంబర్ 29 ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వ విధానం బీసీలకి తీవ్ర నష్టం చేకూరుతుందని బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గవర్నర్‌కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. బీసీలకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది ఉద్యోగాల నియామకాల్లో బీసీలకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీసీ మేధావుల ఫోరం అధ్వర్యంలో 20 బీసీ సంఘాల ప్రతినిధుల బృందం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిసి విజ్ఞప్తి చేశారు. జనాభా లెక్కలు లేకుండా ఎలాంటి శాస్త్రీయత లేకుండా ఉద్యోగాల నియామకాల్లో అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం అమలు చేయడం మూలంగా బీసీలకి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల నియామకాల కోసం విడుదల చేసిన జీవో నంబర్ 29 వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేసే విధంగా ఉందని .. గవర్నర్‌గా జోక్యం చేసుకొని బీసీలకి న్యాయం జరిగేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం

## సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి

ఎస్సీ 57 ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 21, ప్రభాతవార్త:** సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును యధాతదంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ పేరుతో నిరసనదీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి వెంకటేశం మాట్లాడుతూ పార్టీలు, ప్రభుత్వాలు దళితులు అంటే కేవలం మాల, మాదిగలే అనుకుంటున్నారని, ఎస్సీల్లో ఉన్న 57 ఉప కులాలను అందరూ మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఎస్సీ ఉపకులాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షకు ఒయు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మద్దతు తెలపగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న, ప్రధాన కార్యదర్శి టి.ఎన్.స్వామి, రాష్ట్ర నాయకులు తుల్జాపురి శోభాబాయి, గజ్జె రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ భారాలపై బహిరంగ విచారణ ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలపై భారాలు పడేలా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దాఖలు చేసిన పిటీషన్లపై రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. దీనికి సంబంధించి సోమవారం ఛైర్మన్ టి శ్రీరంగరావు తో కూడిన విద్యుత్ నియంత్రణ కమిషన్ విద్యుత్ సంస్థలు దాఖలుచేసిన పిటిషన్లపై వివిధ వర్గాను విచారణను ప్రారంభించింది.
ఇది ఈ నెల 25వ తేదీ వరకూ కొనసాగనుంది. ఐదురోజులపాటు జరు గుతున్న ఈ బహిరంగ విచారణలో భాగంగా హైద రాబాద్, నిజామాబాద్, సిరిసిల్లాలలో నిర్వ హించ నుంది. హైదరాబాద్‌లో జరిగిన విచారణలో పలు వురు విద్యుత్‌రంగ నిపుణులు, పారిశ్రా మికవేత్తల నుండి రాత పూర్వక అభ్యంతరాలు కవిషన్‌కు అందాయి.
ఈ విచారణలో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1,200 కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల పెంపు, అలాగే హెచ్‌టి కేటగిరి 700 కోట్ల రూపాయలు, ఎల్‌టి కేటగిరిలో 100 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల పెంపు, ఫిక్స్‌డ్ చార్జీలు పెంపు2023-24కు సబంధించి 963.18 కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీల వసూలు, 2024-29 మధ్య కాలనికి ట్రాన్స్‌మిషన్, ఎస్ఎల్‌డీసీ, బిజినెస్ పిటిషన్లపై విద్యుత్ నియంత్రణా కమిషన్ విచారణ చేసింది.

## పీడిత ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్




సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఆదివాసులు, దళితుల కోసం, పీడిత ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జిఎన్. సాయి బాబా సంస్మరణ సభ జరిగింది. ఈ సంద ర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ ము ఖ్యంగా మైనారిటీలు, వివిధ వర్గాల ప్రజల హక్కుల కోసం ఆదివాసీ ప్రాంతాల్లోని సుసంప న్నమైన ఖనిజ సంపదను తన జీవితకాలంలో పరి రక్షించడం కోసం పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా అని అన్నారు. ఈ విధంగా ఆయా వర్గాల పక్షాన నిలిచి పోరాటం చేసినందుకు పదేళ్లపాటు అక్రమంగా జైలు జీవితాన్ని అనుభ వించారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో ప్రముఖ రచయిత్రి, మీనకానందసామి, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సరోజగిరి మాట్లాడుతూ రాజ్యం ప్రజలపై ఏ విధంగా అణచివేతకు గురిచేసిన అంశాలను విపులంగా తమ ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రబీర్ పురకాయస్థ, గీతా హరిహరన్‌తో పాటు రాజకీయ పార్టీలు, వివిధ పౌర, మానవ హక్కులు, బహుజన సంఘాల నాయకులు తమ ప్రసంగంలో ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా మానవ హక్కులను ఏ విధంగా పరిరక్షించడంలో విజయం సాధించారనే అంశాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎఎస్. వసంతకుమారి, ఎన్. వేణుగోపాల్, డాక్టర్ జి. రమాదేవి, కె.రవి చందర్, ఫణి, జి.పద్మకుమారి, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.3 కోట్ల గంజాయి, డ్రగ్స్ దగ్ధం


**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్‌లోని ఏడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో నమోదైన 219 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను సోమవారం దహనం చేశారు. హైదరాబాద్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ కెవిబి శాస్త్రి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఎఈఎస్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో గంజాయిని డ్రగ్స్‌ను దహనం చేశారు. దగ్ధం చేసిన గంజాయి, డ్రగ్స్ విలువ రూ.3 కోట్ల మేరకు ఉంటుంది.

ధూల్‌పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన 104 కేసులు, జూబ్లీహిల్స్‌లో నమోదైన 24 కేసులు, కాచిగూడలో 6, మలక్‌పేటలో 5, సికింద్రాబాద్‌లో 35, నారాయణగూడలో 23, ముషీరాబాద్‌లో నమోదైన 22 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను రంగారెడ్డి జిల్లా నందిగామ ఊదులపల్లిలో దహనం చేశారు.

కాగా, గత కొన్ని సంవత్సరాలుగా పట్టుబడిన ఎన్‌డిపిఎస్‌లో పట్టుబడిన గంజాయిని, డ్రగ్స్‌ను దహనం చేశారు. సిబ్బందిని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కెఏబి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు.

టెన్నిస్ టోర్నమెంట్

# విజేత తనీషా



**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్‌డబ్ల్యూ) 15వ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన క్రీడాకారిని తనీషా కశ్యప్ విజేతగా నిలిచింది.

బెంగుళూరులో ముగిసిన ఈ టెన్నిస్ సమాఖ్య టోర్నమెంట్‌లో అస్సాంకు చెందిన 22 ఏళ్ల తనీషా మూడు సెట్‌ల పోరాటంలో విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ ఫైనల్లో భారత్‌కే చెందిన ఆకాంక్షతో జరిగిన మ్యాచ్‌లో 6-7 (5/7). 6-1, 6-1తో గెలుపొందింది. తద్వారా తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య టైటిల్‌ను సొంతం చేసుకుంది. 2 గంటల 19 నిముషాల పాటు జరిగిన ఈ తుది పోరులో తనీషా 10 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సెట్‌ను ట్రైబ్రేక్‌లో చేజార్చుకున్న తనీషా ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకుంది. కేవలం రెండు గేమ్‌లను మాత్రమే కోల్పోయి మ్యాచ్‌ను దక్కించుకుంది.

తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయిన తనీషా ప్రత్యర్థి సర్వీస్‌ను తొమ్మిది సార్లు బ్రేక్ చేసింది. ఛాంపియన్ తనీషాకు 2,352 డాలర్లు (భారత్ కరెన్సీలో 1 లక్షా 97 వేల రూపాయలు), రన్నరప్‌లో భారత్ ప్లేయర్ ఆకాంక్షకు 1,470 డాలర్లు (1 లక్షా 23 వేల రూపాయలు) మేర ప్రైజ్ మనీగా లభించాయి.

ఆర్చరీ ప్రపంచ కప్‌లో..

# దీపికకు రజతం



**ఢిల్లీ:** భారత్ స్టార్ దీపికా కుమారి ఆర్చరీ ప్రపంచ కప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఫైనల్స్‌కు చేరిన దీపికా చైనా క్రీడాకారిణి లి జియామన్‌పై ఓటమిపాలైంది. 2022 డిసెంబరులో బేబీకి జన్మనిచ్చిన మూడేళ్ల తర్వాత ప్రపంచ కప్ ఫైనల్‌కు తిరిగొచ్చిన దీపిక కుమారి ఆర్చరీ ప్రపంచ కప్‌లో మూడవ సీడ్‌గా నిలిచింది. భారత్ ప్రీమియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి ప్రపంచ కప్‌ఫైనల్‌లో చైనాకు చెందిన లీ జియామాన్‌తో జరిగిన సెమీస్ పోరులో 0-6 తేడాతో ఓడిపోయి తన 5వ రజత పతకాన్ని గెలుచుకుంది. ప్రపంచకప్ ఫైనల్స్‌లో దీపికి దీంతో 9వసారి పాల్గొన్నట్లయింది. కాంస్యం కూడా కైవసం చేసుకుంది. ఇక పురుషుల రికర్వ్ విభాగంలో బొమ్మదేవర ధీరజ్ 4-2తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, దక్షిణ కొరియాకు చెందిన పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ వూ సియోక్ నుండి ధీటైన సవాల్‌ను ఎదుర్కొనలేకపోయాడు. దీంతో త్వరగానే అతడు నిష్క్రమించాల్సి వచ్చింది. మెక్సికో క్రీడాకారిణి అలెజాండ్రా వాలెన్సియాతో జరిగిన సెమీ ఫైల్స్‌లో అద్భుత విజయం సాధించిన తర్వాత దీపిక జోరును కొనసాగించలేకపోయింది. అలాగే ముగ్గురు సభ్యుల బారత బృందం కూడా రిక్తహస్తాలతో వెనుదిరిగింది. సెమీ ఫైనల్స్‌లో ఓటమి తర్వాత ప్రథమేష్ వుగే నాలుగో స్థానంలో నిలవగా, ప్రియాంష్, వెన్నం జ్యోతి సురేఖ పతక రౌండ్‌లకు చేరుకోలేకపోయారు.

# భారత్ జోరు

## హాకీ టోర్నీలో 6-4 గోల్స్ తేడాతో బ్రిటన్ చిత్తు

**ఢిల్లీ:** సుల్తాన్ జోహార్ కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు తన జోరును కొనసాగిస్తోంది. మలేషియాలో జరిగిన పోరులో భారత్ ఆటగాళ్లు 6-4 గోల్స్‌తేడాతో బ్రిటన్ జట్టును ఖంగుతినిపించారు. మ్యాచ్ ఆరంభమైన కొన్ని నిముషాలకే ఆటగాళ్ల దాడులు మొదలయ్యాయి. ఈ క్రమంలో బోణీ బ్రిటన్ 2వ నిముషంలో కొడితే ఆఖరు వరకూ భారత్ అదరగొట్టింది. మొహ్మద్ కొనయిన్ దాద్ 7వ నిముషంలో రెండో సారి 2-2తో స్కోరు సమమైంది. ఇక అక్కడి నుండి భారత్ ప్రతాపానికి పై మెట్టుగా సాగింది. దిల్‌రాజ్ సింగ్ 17వ నిముషం, 50వ నిముషాల్లో, శారదానంద్ తివారీ 20వ నిముషం, 50వ నిముషాల్లో 2 గోల్స్ చేయ



డంతో బ్రిటన్ ఇక మ్యాచ్‌లో తేరుకోలేకపోయింది. మధ్యలో మన్‌మీత్ సింగ్ 26వ నిముషంలో గోల్ సాధించడంతో ఒక దశలో భారత్ 4-2 ఆధిక్యాన్ని అమాంతం పెంచుకుంది. ప్రత్యర్థి జట్టులో రోరి పెన్‌రోజ్ 2వ నిముషం, 15వ నిముషంలోను, మ ఐకేల్ రాయ్‌డెన్ 46వ నిముషం, 59వ నిముషంలో చెరో రెండు గోల్స్‌లో చేసి అంతరాన్ని అయితే తగ్గించగలిగారు. కానీ భారత్ కుర్రాళ్ల ధాటి నుండి పరాజయాన్ని తప్పించలేకపోయారు. ఆరంభంలోనే బ్రిటన్ శిబిరం గోల్ చేయడంతో భారత్ రక్షణ పంక్తి తమ లోపాలను వెంటనే సరిదిద్దుకుంది. దీనికి తోడు స్ట్రయికర్లు కూడా క్రమం తప్పకుండా ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై విజయవంతంగా లక్ష్యంపై గురిపెట్టడంతో భారత్ విజయం సులువైంది. ఇక తొలి మ్యాచ్‌లో భారత్ 4-2తో జపాన్‌ను చిత్తు చేసింది.





# శ్రీలంక చేతిలో వెస్టిండీస్ పరాభవం

## 5 వికెట్ల తేడాతో లంక ఘన విజయం

**ఢిల్లీ:** శ్రీలంక పర్యటనలో వెస్టిండీస్ మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. పల్లెకెలె వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక 5 వికెట్ల తేడాతో విండీస్‌ను చిత్తు చేసింది. వర్షం అంతరాయం మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో లంక డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌కు ముందుకు జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కూడా శ్రీలంక 2-1 తేడాతో గెలుచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 38.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలు కావడతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన లంక లక్ష్యాన్ని 37 ఓవర్లలో 232 పరుగులుగా నిర్ధారించారు. విండీస్ ఇన్నింగ్స్‌లో షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ 74 పరుగులతో నాటౌట్‌గాను, రోస్టన్ ఛేజ్ 33 పరుగులతో నాటౌట్‌ను, కీసీ కార్తి 37 పరుగులు చేశారు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు, వాండర్సే, అసలంక తలో 1 వికెట్ పడగొట్టారు. ఈ లక్ష్య ఛేదనలో శ్రీలంక 31.5 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. లంక బ్యాటర్లు నిషన్ మధుష్క 69 పరుగులు, చరిత అసలంక 77 పరుగులతో రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. ఆఖర్లో కమిందు మెండీస్ 30 పరుగులతో ధాటిగా ఆడి నాటౌట్‌గా నిలిచాడు. విండీస్ బౌలర్లలో గుడకేశ్ మోటీ 3 వికెట్లు, అల్జరీ జోసఫ్ 2 వికెట్లు పగడొట్టారు. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో శ్రీలంక ఘనంగా బోణీ కొట్టింది. రెండో వన్డే ఈ నెల 23వ తేదీన పల్లెకెలె వేదికగా జరగనుంది.


# కామన్‌వెల్త్ నుంచి హాకీ కనుమరుగవుతోందా?

**ప్యారిస్:** కామన్‌వెల్త్‌గేమ్స్ పరంగా పారిస్ ఒలింపిక్స్‌లో కంచుపతకాలతో చరిత్రసృష్టించిన భారత్ హాకీ క్రీడాకారులకు షాకింగ్ వార్త ఎదురవుతోంది. గ్లాస్గో వేదికగా 2026లో జరిగే ప్రతిష్టాత్మక కామన్‌వెల్త్‌గేమ్స్‌లో హాకీ పై వేటు పడుతోంది. హాకీ పోటీల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నదని, అ ందుకని మెగా టోర్నీనుంచి ఈ ఆటను తప్పించాలని గ్లాస్గో అధికారులు భావిస్తున్నారు. ఇదే విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన విడుదలచేస్తారని సమాచారం. హాకీ పోటీలకు చెక్‌పెడుతున్నారా అన్నప్రశ్నపైఅ ంతర్జాతీయ హాకీ సమాఖ్యకాని, కామన్‌వెల్త్‌గేమ్స్ ఫెడరేషన్ కానీ పెదవి విప్పడంలేదు. ఈమౌనం నిజంగానే హాకీని విస్మరించాలనే ఆలోచనతో నిర్వాహకులు ఉన్నట్లు తెలుస్తోంది. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో హాకీ ఇకపై కనుమరుగవుతున్నదా అనే అనుమానాలు మరింతగా పెరుగుతున్నాయి. రెండుమూడురోజుల్లోనే నిర్వాహకులు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అందరూ ఆశతో చూస్తున్నారు. ఇప్పటివరకూ కామన్‌వెల్త్‌క్రీడల సమాఖ్యనుంచి ఎలాంటి సమాచారంలేదని, ఎలాంటిప్రకటనను ఈస్థితిలో చేయలేమని అంతర్జాతీయ హాకీ సమాఖ్యచెపుతోంది. సిజిఎఫ్‌సైతం ఇదే తరహాలో స్పందించింది. కామన్‌వెల్త్‌క్రీడల షెడ్యూలు రేపటితో ఖరారవుతుందని సిజిఎఫ్ ఒక్క పదంతోముగించింది. కామన్‌వెల్త్‌దేశాలు మాత్రమే పాల్గొనే ఈక్రీడలు 1998లో ప్రారంభించారు. ఆరంభ సీజన్‌నుంచి ప్రతి ఏటా హాకీ పోటీలు పెడుతున్నారు. ఈ సారి ఆతిథ్య హక్కులు దక్కించుకున్న స్కాట్లాండ్ దేశం మాత్రం బడ్జెట్ సాకుతో రెండుమూడు క్రీడలను తీసివేయాలనినిర్ణయించింది. హాకీతోపాటు నెట్‌బాల్, రోడ్‌రేసింగ్‌క్రీడలను మినహాయించి ఇతరపోటీలను కొనసాగించాలని గ్లాస్గో ప్రతినిధులు సమాయత్తం అవుతున్నారు. ఆస్ట్రేలియా తప్పుకోవడంతో కామన్‌వెల్త్‌గేమ్స్ 2026 నిర్వహణకు స్కాట్లాండ్ ముందుకు వచినచంది. రెండేళ్ల తర్వాత జులై 23నుంచి ఆగస్టురెండో తేదీవరకూ ఈ క్రీడలు జరుగుతాయి.



# 'ధర్మా ప్రొడక్షన్స్'లో అదర్ పూనావాలా వాటా కొనుగోలు

**ముంబై, అక్టోబరు 21:** కరణ్ జోహార్‌కు చెందిన ధర్మా ప్రొడక్షన్స్‌లో టీకాల తయారీ సంస్థ సీరం ఇన్‌స్టిట్యూట్ అధినేత అదర్ పూనావాలా భారీగా పెట్టుబడులు పెట్టనున్నారు. పూనావాలా నేతృత్వంలోని 'సెరెనె ప్రొడక్షన్స్' రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టి ధర్మ ప్రొడక్షన్స్‌లో 50 శాతం వాటాలను కొనుగోలు చేయనుంది. ఈ విషయాన్ని ఇరు కంపెనీలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. మరోవైపు కరణ్‌కు కూడా దీనిలో 50శాతం వాటా ఉంటుంది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా కూడా కొనసాగుతారు. ఇక ఈ సంస్థ సిఇఒగా అపుర్వా మెహతానే ఉంటారు. ప్రస్తుతం వినోద పరిశ్రమ డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టడంతో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వివిధ ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న వైవిధ్య భరితమైన ప్రేక్షకులు నాణ్యమైన కంటెంట్‌ను కోరుకుంటున్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి సెరెనె, ధర్మా ప్రొడక్షన్లు కలిసి పనిచేస్తాయి అని ఒక ప్రకటనలో వెల్లడయింది. ' నా మిత్రుడు కరణ్‌తో కలిసి అత్యంత ప్రఖ్యాత సంస్థలో భాగస్వామి అయ్యేందుకు అవకాశం లభించినందుకు



సంతోషిస్తున్నాను. భవిష్యత్తులో ధర్మ ప్రొడక్షన్స్‌ను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తామని ఆశిస్తున్నా' అని పూనావాలా పేర్కొన్నారు. దీనిపై కరణ్ జోహార్ స్పందిస్తూ ప్రజలపై ముద్ర వేసే చిత్రాలను నిర్మించాలని మా తండ్రి ఆకాంక్షించారు. నా మిత్రుడు అదర్‌తో కలిసి ధర్మా ప్రొడక్షన్స్‌ను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తాం. భావోద్వేగ కథన శక్తి, భవిష్యత్తు వ్యాపార వ్యూహాల సమ్మేళనమే మా భాగస్వామ్యం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ధర్మా ప్రొడక్షన్స్ బహుముఖ కంటెంట్ శక్తి కేంద్రంగా మారుతుందని సిఇఒ మెహతా పేర్కొన్నారు. భారీ సృజనాత్మకతను తీసుకు వచ్చేందుకు ఈ బంధం ఉపయోగపడుతుందన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలతో సోమవారం ట్రేడింగ్‌ను ఉత్సాహంగానే ప్రారంభించిన సూచీలు, ఆ జోరుకు ఎంతోసేపు కొనసాగించలేకపోయాయి. దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలకు తోడు, విదేశీ పెట్టుబడులు క్రమంగా తరలిపోవడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలను కోల్పోయిన సూచీలు స్వల్ప నష్టాలను మూటగట్టుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 73.48 పాయింట్ల నష్టంతో 81,151.27 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 72.95 పాయింట్లు కోల్పోయి 24,781.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ముగిసింది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారత్ పెట్రోలియం, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఆటో, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. రంగాల వారీగా ఆటో మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ఎఫ్ఎంసిజి, లోహ, విద్యుత్, రియాల్టీ, ఐటి, చమురు, గ్యాస్ షేర్లు 1-3శాతం మేర నష్టపోయాయి.



# 14% పెరిగిన వాహనాల ఎగుమతులు



**ముంబై, అక్టోబరు 21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల కాలంలో భారత వాహనాల ఎగుమతులు 14శాతం పెరిగాయని పరిశ్రమల సంఘం సియామ్ తెలిపింది. ప్రధానంగా ప్యాసింజర్ వాహనాలతో పాటు టూవీలర్ విభాగాల్లో ఎక్కువ వృద్ధి కనిపించింది. సియామ్ విడుదల చేసిన డేటా ప్రకారం, ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య మొత్తం 25,28,248 వాహనాలు ఎగుమతి అయ్యాయి. గతేడాది ఇదే సమయంలో 22,11,457 వాహనాలు విదేశాలకు సరఫరా అయ్యాయి. లాటిన్ అమెరికాతో పాటు ఆఫ్రికా మార్కెట్లలో డిమాండ్ తిరిగి పుంజుకోవడం వల్లనే ఎగుమతులు మళ్లీ పుంజుకున్నాయని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర చెప్పారు. ముఖ్యంగా ఆఫ్రికన్ దేశాలు, ఇతర ప్రాంతాల్లో కరెన్సీల విలువ తగ్గిపోవడంతో ఆయా దేశాల్లో కొనుగోళ్లు తగ్గాయి. ఆ ప్రభావం వాహనాల ఎగుమతులపై కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. విదేశీ మార్కెట్లలో ద్రవ్య సంక్షోభం కారణంగా అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఆటోమొబైల్ ఎగుమతులు 5.5శాతం క్షీణించాయి. మొత్తం ఎగుమతుల్లో ప్యాసింజర్ విభాగంలో 12శాతం వృద్ధి నమోదు కాగా, 3,59,145 వాహనాలతో 16శాతం వృద్ధి నమోదైంది.

# టాటా ట్రస్టుల కీలక నిర్ణయం!

**ముంబై, అక్టోబరు 21:** రతన్ టాటా మరణం తర్వాత టాటా ట్రస్టుల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక కథనం ప్రకారం, సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్టులలో నిర్దిష్ట-కాల పరిమితి నియామకాల వ్యవస్థకు ముగింపు పలికారు. అంటే ట్రస్టీలు శాశ్వత సభ్యులుగా మారుతారు. గురువారం జరిగిన రెండు ట్రస్టుల బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ఈ మార్పు తర్వాత ఇకపై బోర్డుసభ్యులు తామంతట తాము రాజీనామా చేసేంత వరకు కొనసాగుతారు. అదే సమయంలో కొత్త సభ్యుల నియామకానికి ఇకపై బోర్డు ఏకగ్రీవ సమ్మతి కావాల్సి ఉంటుంది. అక్టోబరు 11న టాటా ట్రస్ట్‌లకు అధిపతిగా నోయెల్ టాటా నియమితులైన తర్వాత ట్రస్టులు నిర్వహించిన రెండో బోర్డు సమావేశం ఇది. రెండు ట్రస్టులు సమిష్టిగా టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో సగానికిపైగా వాటాలను కలిగిఉన్నాయి. టాటా గ్రూప్ తరపున అన్ని దాతృత్వ కార్యకలాపాలను ఈ రెండు ట్రస్టుల ద్వారానే నిర్వహిస్తున్నారు.




నివేదిక ప్రకారం, టాటా సన్స్‌లో సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు 27.98శాతం, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు 23.56శాతం వాటాలున్నాయి.

# ఉద్యోగులకు శాపంగా మారిన ఏఐ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కృత్రిమమేధ (ఏఐ) ఉద్యోగుల పాలిట శాపంగా మారుతుంది. వివిధ కంపెనీల యాజమాన్యాలు ఉద్యోగుల కార్యకలాపాల స్థానంలో ఏఐని వాడడం ప్రారంభించాయి. దాంతో ఆయా స్థానాల్లోని ఉద్యోగులను తొలగిస్తున్నాయి. థర్డ్‌పార్టీ ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించింది. గతంలో ఈ విభాగంలో ఉన్న 1100 మంది ఉద్యోగులను 400కు కుదించింది. ఫోన్‌పే అక్టోబరు 21న విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం, గత ఐదేళ్లలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో 90శాతం ఏఐ చాట్‌బాట్‌ను వినియోగిస్తున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 వరకు లావాదేవీలు 40 రెట్లు పెరిగాయి. కొవిడ్ 19 పరిణామాల వల్ల గతంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నా ఆటోమేషన్ విధానం కోసం ప్రణాళికలు సిద్ధం చేసింది. దానివల్ల ప్రస్తుతం కంపెనీ రెవెన్యూ పెంచుకునే ప్రయత్నంచేస్తోంది. కస్టమర్ సంతృప్తికి పెద్ద పీట వేస్తూ, అదేసమయంలో గణనీయంగా ఖర్చు ఆదా చేసేలా పనిచేస్తోంది. గతపదేళ్లలో కస్టమర్ నెట్ ప్రమోటర్ స్కోర్ పెరుగుతోందని కంపెనీ తెలిపింది. కంపెనీ వార్షిక నివేదికలో తెలియచేసిన వివరాల ప్రకారం కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఉద్యోగుల సంఖ్య 400కుచేరింది. ఇది గతంలో 1100గా ఉండేది. ఈ విభాగంలో 90శాతం ఏఐను వినియోగిస్తున్నట్లు కంపెనీతెలిపింది. దేశంఅంతటా సంస్థలో దాదాపు 22వేల ఉద్యోగులున్నట్లు పేర్కొంది. 1500 కంటే ఎక్కువ మంది అగ్రశ్రేణి ఇంజినీర్‌లకు కంపెనీ ఉపాధి కల్పిస్తోందని చెప్పింది. ఫోన్‌పే ఆగస్టులో తెలిపిన వివరాల ప్రకారం మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.5,064 కోట్ల ఆదాయం సమకూరినట్లు నివేదించింది. ఇది అంతకుముందు సంవత్సరంలో రూ.2,914 కోట్లుగా నమోదైంది. అంటే యేడాదిలో 74శాతం వృద్ధిని సాధించినట్లయింది. ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో ఇలా ఉద్యోగాలు కోల్పోయే వారి సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ విభాగంలో పనిచేస్తున్న వారు నిరాశ పడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు.



# వాణిజ్యం

## దీపక్ బిల్డర్స్ గంటల్లోనే 100% సబ్‌స్క్రిప్షన్

**ముంబై, అక్టోబరు 21:** దీపక్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ కంపెనీ సోమవారం పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకున్న కేవలం గంటలోపే భారీ స్పందన కనిపించింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన కనిపించింది. దీని ప్రభావంతో మొదటి గంటలోనే రిటైల్ ఇన్వెస్టర్లకు ఐపిఒలో కంపెనీ కేటాయించిన కోటా పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఎలాగైనా షేర్లను దక్కించుకోవాలని రిటైల్ ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఐపిఒ వెనుక పరిగెడుతున్నారు. ఇదే క్రమంలో కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.78.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ప్రస్తుతం రిటైల్ కోటా 1.81 శాతానికిపైగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒ వివరాలను పరిశీలిస్తే, కంపెనీ తాజా ఐపిఒ నుంచి మొత్తంగా




రూ.260.04 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో తాజా ఈక్విటీ ఇష్యూ కింద రూ.217.21 కోట్లను సమీకరించడానికి దాదాపు 1.07 కోట్ల ఫ్రెష్ షేర్లను విక్రయానికి ఉంచింది. అలాగే మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ కింద ఉంటుందని వెల్లడైంది. మెయిన్ కేటగిరీలో వస్తున్న కంపెనీ ఐపిఒ ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో అక్టోబర్ 28న లిస్టింగ్ కానున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.192-203గా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా ఉంచడంతో ఒక లాట్ కొనుగోలుకు రూ.14,819గా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఐపిఒపై క్రేజ్ కొనసాగుతున్న వేళ చాలా మంది బ్రోకరేజ్ అభిప్రాయాన్ని పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో దేశీయ బ్రోకరేజ్ సంస్థ స్వస్తిక్ ఇన్వెస్ట్‌మార్ట్ కంపెనీ ఐపిఒ వాల్యుయేషన్ సరైనదని తెలిపింది. 2017లో స్థాపించబడిన కంపెనీ ఉత్తర భారతదేశంలో ఇంజినీరింగ్ అండ్ నిర్మాణ సేవలను విస్తరిస్తోంది. కంపెనీ ఆదాయాలు కూడా మెరుగ్గానే ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.